


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 188 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శనివారం 14 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :188 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SAT 14 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## వారిని అంతం చేస్తున్నా



### ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా అధ్యక్షుడిగా వారిని అంతం చేస్తున్నానని ట్రంప్ వ్యాఖ్యానించారు. మతిచెడిన నేతలకు ఈరోజు ఏం జరుగుతుందో మీరే చూస్తారని అన్నారు. ఇరాన్ నౌకాదళం ఇప్పటికే కనుమరుగయ్యిందని, ఇక వైమానిక దళం కూడా ఉండదని

మిగతా 2లో

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూత



**పెన్ పవర్ డెస్క్:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర (82) కన్నుమూశారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమిం చడంతో, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. హెచ్ జే దొర కొంతకాలంగా కిడ్నీ సమస్యల తో బాధపడుతున్నారు. ఆయన క్రమం తప్పకుండా డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఉదయం హైదరాబాద్ లోని నిమ్స్ లో డయాలసిస్

మిగతా 2లో

## పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు...

### సీఎం ఫోటో చిన్నదిగా ఉండటంపై వర్మ ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**సీఎం చంద్రబాబుకు అవమానం జరిగిందంటూ టీడీపీ నేత, పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చిన్నదిగా ఉందంటూ, వర్మ తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చారు.పిఠాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల కోసం ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్మ, వేదికపై ఉన్న ఫ్లెక్సీని గమనించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు చిత్రాన్ని చిన్నదిగా ముద్రించి అవమానించారని ఆయన ఆరోపించారు. “ముఖ్యమంత్రికి గౌరవం లేని చోట నేను కూర్చోలేను” అని మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వేదిక ఎక్కకుండానే అక్కడి నుంచి వెనుదిరిగారు. బయటికి వచ్చిన తర్వాత

మిగతా 2లో

## బడి భోజనంలో తేడాలొస్తే కఠిన చర్యలు

### మంత్రి నారా లోకేశ్ సీరియస్ వార్నింగ్



**పెన్ పవర్ డెస్క్:**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో రుచి, శుచి, నాణ్యత లేదా పోషక విలువలు తగ్గితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా హెచ్చరించారు. అపర అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరుతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకంపై కుట్రలు చేసినా, నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన ఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం తారక రామానగర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో భోజనం బాగాలేదంటూ ఆ స్కూల్ హెడ్మాస్టర్ జాన్ స్వయంగా విద్యార్థులను తప్పుదోవ పట్టించి, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన ఘటనపై అధికారులు మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన లోకేశ్, ఇలాంటి కుట్రపూరిత ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. మన పిల్లలకు పెట్టే భోజనంపై ఎంత శ్రద్ధ తీసుకుంటామో, ప్రభుత్వ బడుల్లోని పిల్లల విషయంలో అంతకంటే ఎక్కువ

మిగతా 2లో

# ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ...

### రాష్ట్రంలో భారీగా భూ కేటాయింపులు... పరిశ్రమలు, విద్యాలయాలకు పెద్దపీట

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జల జీవన్ మిషన్, పోలవరం ప్రాజెక్టు పనుల వేగవంతం, కడప స్టీల్ ప్లాంట్‌కు భూ కేటాయింపులు, గిరిజన రైతులకు సబ్సిడీలు, మహిళల కోసం హాస్టళ్లు వంటి అనేక ముఖ్యమైన ప్రతిపాదనలను ఆమోదించారు. సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.



**భూ కేటాయింపులపై కీలక నిర్ణయాలు**

రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పరిధిలోని పలు గ్రామాల్లో 424.45 ఎకరాల ప్రభుత్వ భూమిని జేఎస్‌డబ్ల్యూ స్టీల్ సంస్థకు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.21.30 కోట్ల చెల్లింపుపై ఈ భూమిని ఏపీఐఐసీకి బదలాయించనున్నారు. రెండేళ్లలో ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

వీటితో పాటు కిమ్స్ ఆసుపత్రికి 2 ఎకరాలు, సంబంధిత ట్రస్టుకు 23 ఎకరాలు, తుళ్లూరు ఎడ్యుకేషన్ సొసైటీకి 3 ఎకరాలు పరిహారంగా కేటాయించారు. బాపట్ల జిల్లాలో లగ్జరీ రిసార్టుల కోసం ఏపీ టూరిజం అథారిటీకి 17 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి 20 ఎకరాలు, నెల్లూరులో ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణానికి ఎకరం భూమిని కేటాయించారు. ముత్తుకూరులో సింగపూర్ కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న ఆసుపత్రి కోసం 86 సెంట్ల భూమిని నామమాత్రపు ధరకు ఇచ్చేందుకు నిర్ణయించారు.

**గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీ**

దాత్రి ఆభా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్‌లో భాగంగా 8 గిరిజన జిల్లాల్లోని అటవీ హక్కు పత్రాలు (ఎఫ్ఆర్ఏ) ఉన్న రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. ‘పర్ డ్రాప్ మోర్ క్రాప్’ పథకం కింద డ్రిప్ ఇరిగేషన్‌పై 100 శాతం, స్ప్రింక్లర్లపై 90 శాతం సబ్సిడీని శాచురేషన్ పద్ధతిలో అందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొండ ప్రాంతాల్లో సాగు చేసే గిరిజనులకు నీటి వనరుల సమస్యను అధిగమించి, అధిక దిగుబడులు సాధించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను 54 శాతానికి పెంచుకోవడం వల్లే ఇది సాధ్యమైందని మంత్రి వివరించారు.

**నీటి కాలుష్య నివారణ చట్టానికి ఆమోదం**

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ‘నీటి కాలుష్య నివారణ, నియంత్రణ సవరణ చట్టం–2024’ను రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ప్రకారం, చిన్న చిన్న ఉల్లంఘనలకు

మిగతా 2లో

## ఏపీలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ మాదకద్రవ్యాల తయారీపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) భారీ కొరడా ఝుళిపించింది. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి పారిశ్రామిక వాడలో ఎన్‌డీపీఎస్ చట్టం–1985 పరిధిలోకి వచ్చే సైకోట్రోపిక్ పదార్థమైన అల్ప్రజోలంను రహస్యంగా తయారు చేస్తున్న ఓ ఫ్యాక్టరీ

మిగతా 2లో



## ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు

**పెన్ పవర్ డెస్క్:**ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది. పాలస్తీనాకు మద్దతుగా భారీ ఎత్తున నిర్వహిస్తున్న ‘కుద్స్ డే’ ర్యాలీలో ఊహించని విధంగా తీవ్ర విస్ఫోటనం సంభవించింది. ఇజ్రాయెల్ సైన్యం బహిరంగంగా హెచ్చరికలు జారీ చేసిన కొద్దిసేపటికే ఈ ఘటన జరగడం గమనార్హం. దాడికి ముందు ఇజ్రాయెల్ సైన్యం తమ అధికారిక పెర్షియన్ (ఫార్సీ) సోషల్ మీడియా ఖాతా ద్వారా మూడు మ్యాప్‌లను పంచుకుంది. టెహ్రాన్‌లోని చహార్రా–ఇ వెలియాస్ర్, మేయ్దాన్–ఇ తౌహిద్, విల్లాస్ ప్రాంతాలను ఎరుపు రంగుతో మార్క్ చేసింది. ఈ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు వెంటనే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని, త్వరలోనే దాడులు జరుగుతాయని చాలా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది. ఈ హెచ్చరికలు వెలువడిన కొద్ది సమయానికే, టెహ్రాన్ యూనివర్సిటీ వైపు వెళుతున్న కుద్స్ డే ర్యాలీ సమీపంలో

మిగతా 2లో

## ఎల్పీజీ కొరత.. గ్యాస్ గోడౌన్ల వద్ద బారులు



**పెన్ పవర్ డెస్క్:**ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎల్పీజీ కొరత వినియోగదా రులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే బెంగళూరు, ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ తదితర నగరాల్లో వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడ్డాయి. వంట గ్యాస్ కొరత కారణంగా గృహ వినియోగదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంట గ్యాస్ ఇళ్ల వరకు రావడానికి రోజుల సమయం పడుతుండటంతో వినియోగదారులు వివిధ ప్రాంతాల్లో గ్యాస్ గోడౌన్ల వద్దకు వచ్చి క్యూ కడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో,

మిగతా 2లో

## ఏపీ ప్రభుత్వంపై మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించిన పేర్ని నాని



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఈరోజు సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, శాంతిభద్రతలపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. హెరిటేజ్ సంస్థకు రాయితీలు ఇస్తున్నారంటూ మండిపడ్డారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను ‘అప్పుల మంత్రి’గా

మిగతా 2లో

## హిడ్మాను చిత్రహింసలకు గురి చేసి చంపేశారు



**పెన్ పవర్ డెస్క్:**మాజీ మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ (తిప్పిరి తిరుపతి) లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఆయుధాలను వదిలేసి ఆయన జన జీవన స్రవంతిలో కలిసిపోయారు. ఆయన ఈరోజు ఒక మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హిడ్మా లొంగిపోతానని చెప్పినప్పుడు తాము వారించామని, అయితే

మిగతా 2లో

## అమరావతిలో బిట్స్ పిలాని ఏఐ క్యాంపస్..

### ప్లాన్లను పరిశీలించిన మంత్రి నారా లోకేశ్




**పెన్ పవర్ డెస్క్:**ఏపీ రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (BITS) పిలాని ‘ఏఐ ప్లస్ క్యాంపస్’ నిర్మాణ ప్లాన్లను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు పరిశీలించారు. ఉండవల్లిలోని నివాసంలో బిట్స్ ప్రతినిధులు సిద్ధార్థ బెనర్జీ, ఎన్.చెన్నవీర్, బీఎస్ సహాని మంత్రి నారా లోకేశ్ ను కలిసి క్యాంపస్ నిర్మాణ ప్రణాళికలను వివరించారు. నిర్మాణ ప్లాన్లను, డిజైన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బిట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు విద్యనందించేలా ఈ క్యాంపస్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. రానున్న ఐదేళ్లలో దీనిపై రూ.1,000 కోట్ల

మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### భూమాత జీవనాడులు జీవనదులు

భూగ్రహ జీవనాడులగా జీవనదులు భూమాత ఉపరితలంపై నిరంతరం పారుతూనే ఉన్నాయి. నదులు ప్రవహించే జలాలు మాత్రమే కాదు, భూమండల గుండె సవ్వడులు. ఈ పుణ్య నదులు ధరణికే ప్రాణమిచ్చే వరాలు. పృథ్వీపై నెలకొన్న సహజ నదులు దేవుడిచ్చిన అపూర్వ వరప్రసాదాలు. జీవనదులు బిలియన్ల మానవాళికే కాదు సకల జీవకోటికి అవసరాలకు తాగు నీటిని, ఆహారాన్ని, జీవనోపాధులను కల్పిస్తున్నాయి. నదీ తీరాలు మానవ వికాస కేంద్రాలు, ఆవాస క్షేత్రాలు. ప్రపంచవ్యాప్త జీవవైవిధ్య పునరుద్ధరణతో పాటు సంరక్షణ భాధ్యతలను తీసుకుంటున్నాయి. సువిశాల భారత దేశ పుణ్య భూమిపై ప్రవహిస్తున్న గంగా, గోదారి, యమున, నర్మద, సింధు, మహానది, కావేరి లాంటి జీవనదులు దేవతలుగా పూజించబడుతున్నాయి. ఏ దేశంలోనైనా నదులు జీవకోటికి తాగు నీటిని ఇవ్వడమే కాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, ఉపరితల రవాణా రంగాలకు ఊపిరిగా నిలుస్తున్నాయి. నీటి ప్రాధాన్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల 'జల శక్తి మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసి పలు నదీ పరిరక్షణ చర్యలను తీసుకుంటున్నాయి. గత ఐదు దశాబ్దాలుగా మంచి నీటి వనరుల్లో జీవించే జీవరాశుల్లో దాదాపు 83 శాతం వరకు కనుమరుగా అయ్యాయని తెలుస్తున్నది. నేటి డిజిటల్ యుగంలో మారుతున్న జీవనశైలి, జీవన విలువల నడుమ నదుల పరిరక్షణ యజ్ఞానికి అనేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. నదీ జలాల కాలుష్యం, పారిశ్రామిక వ్యర్థాల తల నొప్పి, నదీ జలాల దుర్వినియోగం, అర్థరహిత డ్యామ్‌ల నిర్మాణం, జలాల అక్రమ తరలింపు, వాతావరణ ప్రతికూల మార్పులు, స్వార్థానికి నదీమతల్లిని వెన్నుపోటు పొడవడం, అక్రమ మైనింగ్, అడవుల నరికివేత, ఆహార అభద్రత, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం, నదీ జలాల పరిరక్షణ చట్టాల ఉల్లంఘనలు లాంటి కార్యకలాపాలతో నదులు పలుచబడడం లేదా నదీ జలాలు గరళ కేంద్రాలుగా మారడం కొనసాగుతున్నది. నదీ జలాల పరిరక్షణ, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయడానికి ప్రజా చైతన్య కార్యక్రమాల నిర్వహణకు 1997 నుంచి ప్రతి ఏట 14 మార్చిన ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్షన్ ఫర్ రివర్స్" వేడుకలను నిర్వహించడం జరుగుతున్నది. 2026 అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం ఇతివృత్తంగా "మన నదులు, మన భవిష్యత్తు" అనబడే అంశాన్ని గత కొన్ని సంవత్సరాలకు నిర్ణయించి ప్రచారం నిర్వహించుట జరుగుతోంది. నీటి కాలుష్య కట్టడి, నీటిని వ్యాపారంగా మార్చే ప్రైవేట్ రంగాల రెక్కలు విరవడం, నదీ జలాల దుర్వినియోగాలను అరికట్టడం, వ్యర్థాలను నదుల్లో కలుగకుండా అడ్డుకట్ట వేయడం, శుద్ధ జలాల సంరక్షణ, నదీ తీరాల దురాక్రమణలను వ్యతిరేకించడం, వాటర్ షెడ్ నిర్మాణాలు చేపట్టడం, నదుల జీవ వైవిధ్యాలను కాపాడడం లాంటి చర్యలు తీసుకోవడం ద్వారా నదుల పునరుద్ధరణ జరిగి పూర్వపు శుద్ధ జలాలు తిరిగి జర జరా వాగులై, ఏరులై, నదులై పల్లపు ప్రదేశాల వైపు నవ్వుతూ ప్రవహిస్తాయి. భూమిని ఒక పవిత్ర సహజ పుట్టినిల్లుగా చూసుకోవడం మనందరి కనీస కర్తవ్యం. నదుల పరిరక్షణతో సుస్థిరాభివృద్ధి ముడిపడి ఉంటుంది. ప్రపంచ మానవాళి ఐక్యతతో మానవ హారం పడితేనే నదుల పునర్వైభవం సుసాధ్యం అవుతుంది. నదుల పరిరక్షణ అంటే మానవాళినా మనుగడను కాపాడుకోవడమే అని భావించాలి. కాలుష్య నదీ జలాలు మానవ, జీవకోటి ఉనికికే పెను ప్రమాదాలని గుర్తుంచుకోవాలి. అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం వేదికగా నదీ జలాల శుద్ధి, అక్రమ డ్యామ్‌ల నిర్మాణాలను వ్యతిరేకించడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, నదుల అంశంలో పోటీల నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు లాంటివి పెద్ద ఎత్తున నిర్వహించి రాబోయే తరానికి సరైన తాగు నీటి వనరులను అమూల్య బహుమతులుగా అందిద్దాం, నదీమతల్లులకు నిత్యం ప్రణమిల్లుదాం.

# ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ...

- మొదటి పేజి తరువాయి

విధించే జైలు శిక్షలను తొలగించి, వాటి స్థానంలో జరిమానాలు మాత్రమే విధిస్తారు. ఈ చట్టాన్ని ఆమోదించడం ద్వారా రాష్ట్రంలోని కాలుష్య నగరాలకు 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం' కింద కేంద్రం నుంచి నిధులు పొందేందుకు, పరిశ్రమలపై ఫీజుల భారం తగ్గించుకునేందుకు వీలు కలుగుతుంది.

**ఉద్యోగినుల కోసం 'సఖీ నివాస్' హాస్టళ్లు**

మిషన్ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఉద్యోగాలు చేసే మహిళల కోసం 'సఖీ నివాస్' పేరుతో 30 వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. సురక్షితమైన వసతితో పాటు, చిన్న పిల్లలున్న తల్లుల సౌకర్యార్థం ఈ హాస్టళ్లలో క్రెష్ (శిశు సంరక్షణ కేంద్రం) సదుపాయాన్ని కూడా కల్పిస్తారు. ఉద్యోగినులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో హాస్టల్ నిర్వహణకు 8 మంది సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు.

**వ్యాపారులకు జీఎస్టీ ట్రైబ్యునల్స్**

జీఎస్టీ సంబంధిత వివాదాల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు, వ్యాపారులకు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అన్ని అప్పీళ్లను విజయవాడలోనే విచారిస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీన్ని నివారించేందుకు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడలలో మూడు అప్పిలేట్ ట్రైబ్యునల్ కార్యాలయాలను నోటిఫై చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. దీనివల్ల కేసులు త్వరగా పరిష్కారమై రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం కూడా సకాలంలో అందుతుంది.

**జల జీవన్ మిషన్‌కు భారీగా నిధులు**

ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన జల జీవన్ మిషన్ (జేజేఎం) పథకం గడువు ముగిసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కేంద్రం దానిని 2028 వరకు పొడిగించింది. ఈ నేపథ్యంలో, వివిధ పథకాల కింద నిధులు సమకూర్చుకుని రూ.9,355 కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టులకు మంత్రివర్గం పరిపాలన ఆమోదం తెలిపింది. అలాగే, తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 3000 నివాస ప్రాంతాలకు రూ.1,814.71 కోట్లతో తాగునీటి పనులు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 76 మండలాల్లోని 65 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

**కొత్తగా కేంద్రీయ విద్యాలయాలు**

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ మూడు కొత్త కేంద్రీయ విద్యాలయాల (కేవీ) ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రాఘవాపురంలో 5 ఎకరాలు, ఏలూరు జిల్లా నూజివీడులో 7 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పురుషోత్తపురంలో 5 ఎకరాల చొప్పున భూమిని కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌కు కేటాయించారు. బదిలీలపై వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం దీని ముఖ్య ఉద్దేశం.

**పోలవరం పనుల వేగవంతానికి ఆమోదం**

రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్ట్ గడువు జూన్ 2027 వరకు ఉన్నప్పటికీ, పనులను త్వరగా పూర్తి చేసే లక్ష్యంతో మూడో గ్యాంట్రీ క్రేన్‌ను ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ప్రాజెక్టులో లైనింగ్ పనులతో పాటు, సుదీర్ఘకాలం పనులు నిలిచిపోవడం వల్ల దెబ్బతిన్న రాతి పొరల వద్ద భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఈ అదనపు పనుల కోసం ప్యాకేజీ-63ఏ కు రూ.23.47 కోట్లు, ప్యాకేజీ-64ఏ కు రూ.24.51 కోట్ల అదనపు వ్యయానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వివరించారు.

# ఏపీలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

- మొదటి పేజి తరువాయి

గుట్టు రట్టు చేసింది. 'ఆపరేషన్ వైట్ హ్యామర్' అనే కోడ్‌నేమ్‌తో మార్చి 11, 12 తేదీల్లో నిర్వహించిన ఈ మెరుపు దాడుల్లో సుమారు రూ.47 కోట్ల విలువైన 237 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని, ఇద్దరు కీలక నిందితులను అరెస్ట్ చేసింది.

పక్కా ఇంటెలిజెన్స్ సమాచారంతో డీఆర్ఐ అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. రసాయనాల తయారీ యూనిట్ ముసుగులో పూర్తిస్థాయి పారిశ్రామిక వసతులతో అల్ప్రజోలం తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఫ్యాక్టరీ ప్రాంగణంలో జరిపిన సోదాల్లో రూ.47 కోట్ల విలువైన 237 కిలోల అల్ప్రజోలంతో పాటు, 800 కిలోలకు పైగా కీలక ముడి పదార్థాలు, 2,860 లీటర్ల వివిధ రసాయనాలు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు రియాక్టర్లు, డ్రైయర్లు, సెంట్రిఫ్యూజ్ వంటి భారీ పారిశ్రామిక పరికరాలను సీజ్ చేసినట్లు డీఆర్ఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఇది వ్యవస్థీకృతంగా, పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమ తయారీ కేంద్రమని అధికారులు నిర్ధారించారు.ప్రాథమిక విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. రసాయన, ఫార్మా రంగంలో 20 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఓ కెమిస్ట్ ఈ అక్రమ దందాకు సూత్రధారిగా వ్యవహరించినట్లు తేలింది. అతడికి మరో వ్యక్తి సహకరిస్తూ హైదరాబాద్‌లో ముడి పదార్థాల సేకరణ, తయారైన డ్రగ్స్ పంపిణీ బాధ్యతలను

చూసుకునేవాడు. వీరిద్దరూ అల్ప్రజోలం అక్రమ తయారీ కోసమే ఈ ఫ్యాక్టరీని అద్దెకు తీసుకున్నారని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ ఇద్దరు సూత్రధారులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా డీఆర్ఐ తన నిఘాను పటిష్ఠం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఎనిమిది రహస్య డ్రగ్ తయారీ కేంద్రాలను ఛేదించినట్లు అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల ముప్పు నుంచి సమాజాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని డీఆర్ఐ పునరుద్ఘాటించింది.

# ఎల్‌పీజీ కొరత.. గ్యాస్ గోడౌన్ల వద్ద బారులు

- మొదటి పేజి తరువాయి

జనగాం జిల్లా రఘునాథపల్లిలో వంట గ్యాస్ కోసం ప్రజలు సిలిండర్లతో బారులు తీరారు. మూడు రోజుల క్రితం గ్యాస్ బుక్ చేసుకున్నప్పటికీ రాలేదని వరుసలో నిలబడిన వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు...

- మొదటి పేజి తరువాయి

టీడీపీ నాయకులపై వర్మ మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఫొటో గురించి ముందే చూసుకోవాలి కదా... పార్టీలో ఉంటూ ఏం చేస్తున్నారు? అంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న నాయకుడి ఫొటో రెవెన్యూ స్టాంప్ అంత చిన్నదిగా వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని పార్టీలకు అతీతంగా అందరూ గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మొన్న సంక్రాంతి సంబరాల్లోనూ ఇలాగే జరిగిందని అన్నారు. దాదాపు ఐదారుసార్లు ఇటువంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇవాళ పారిశుద్ధ్య కార్మికుల శిక్షణ కార్యక్రమంలో తాను వేదిక ఎక్కినా, కార్యకర్తలు ఊరుకోలేదని వర్మ వెల్లడించారు.

# అమరావతిలో బిట్స్ పిలాని ఏఐ క్యాంపస్..

- మొదటి పేజి తరువాయి

పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే తొలి ఏఐ క్యాంపస్‌గా దీనిని తీర్చిదిద్దుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా అత్యాధునిక టెక్నాలజీతో దీనిని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.క్యాంపస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి కోర్సులతో పాటు వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కోర్సులను కూడా ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. పర్యావరణహితంగా గ్రీన్ బిల్డింగ్, పునరుత్పాదక ఇంధన విధానాలతో నిర్మాణం చేపడుతున్నామని, పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్లాన్లను పరిశీలించిన మంత్రి లోకేశ్ సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంపస్ నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని వారికి సూచించారు.

# బడి భోజనంలో తేడాలొస్తే కఠిన చర్యలు

- మొదటి పేజి తరువాయి

జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పథకం అమలులో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. భోజనం సిద్ధమయ్యాక, విద్యార్థులకు వడ్డించడానికి ముందుగా ప్రతిరోజూ ఒక టీచర్ తప్పనిసరిగా రుచి చూడాలని, నాణ్యతను నిర్ధారించాలని స్పష్టం చేశారు. పథకంలో సమూల మార్పుల కోసం, రాష్ట్రవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచేందుకు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. వారానికి ఒకరోజు స్థానిక ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని ఏదో ఒక పాఠశాలను సందర్శించి, పిల్లలతో కలిసి భోజనం చేయాలని కోరారు. దీనివల్ల లోటుపాట్లుంటే వెంటనే సరిదిద్దుకోవడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు.భోజనం నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను, ఫిర్యాదులను నేరుగా 'లీప్' యాప్ ద్వారా తెలియజేయవచ్చని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనాల కోసం పథకంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# హిడ్మాను చిత్రహింసలకు గురి చేసి చంపేశారు

- మొదటి పేజి తరువాయి

పోలీసుల ట్రాప్‌లో పడి ఆయన ప్రాణాలు కోల్పోయారని దేవ్‌జీ అన్నారు. హిడ్మాది వంద శాతం బూటకపు ఎన్‌కౌంటర్ అని, ఆయనను చిత్రహింసలకు గురిచేసి చంపేశారని ఆయన ఆరోపించారు. 'ఆపరేషన్ కగార్' సమయంలో బస్వరాజు చేసిన విజ్ఞప్తిని కేంద్రం పట్టించుకోకపోవడం వల్లే ప్రతిఘటన అనివార్యమైందని, ఆ పోరాటంలోనే బస్వరాజును కోల్పోయామని వెల్లడించారు. మరోవైపు, అగ్రనేత గణపతి గురించి స్పందిస్తూ.. 2023లో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ఆయనను చివరిసారిగా చూశానని, ఆ తర్వాత ఆయనతో సంబంధాలు లేవని దేవ్‌జీ స్పష్టం చేశారు. సమాజంలో దోపిడీ రూపం మార్చుకుందే తప్ప తొలగిపోలేదని... దోపిడీ ఉన్నంత కాలం ఉద్యమం కొనసాగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మావోయిస్టు పార్టీపై నిషేధాన్ని ఎత్తివేసి, జైళ్లలో ఉన్న వారిని రాజకీయ ఖైదీలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ పదవుల కోసం తాను ఎన్నికల్లో పోటీ చేయబోనని, చట్టం పరిధిలోనే ఉండి ప్రజా సమస్యలపై పోరాడతానని దేవ్‌జీ ప్రకటించారు.

# ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు

- మొదటి పేజి తరువాయి

పెద్ద శబ్దంతో పేలుడు సంభవించింది. పవిత్ర రంజాన్ మాసం చివరి శుక్రవారం సందర్భంగా పాలస్తీనాతో సంఘీభావం తెలుపుతూ ఇరాన్ ప్రజలు ఈ నిరసనలు చేపడుతుంటారు. పేలుడు దెబ్బకు ఆకాశంలోకి దట్టమైన పొగలు ఎగిసిపడటంతో జనం ప్రాణభయంతో పరుగులు తీశారు.

ప్రస్తుతం ఈ ఘటనలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు, ఎంతమంది గాయపడ్డారు అనే దానిపై ఇరాన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో.. ఇజ్రాయెల్ ముందస్తు హెచ్చరికలు చేసిన వెంటనే ఈ పేలుడు జరగడం పశ్చిమాసియాలో మరింత ఆందోళనను రేకెత్తిస్తోంది.

# వారిని అంతం చేస్తున్నా

- మొదటి పేజి తరువాయి

హెచ్చరించారు. క్షిపణులు, డ్రోన్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని ఆయన అన్నారు.

ఇప్పటికే వారి నాయకులు తుడిచిపెట్టుకుపోయారని అన్నారు. అక్కడి పాలకులు 47 ఏళ్ళుగా అమాయకులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. అందుకే అగ్రరాజ్యం అధ్యక్షుడిగా వారి అంతు చూస్తున్నానని ట్రంప్ అన్నారు. ఇదిలా ఉండగా, అమెరికాకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో కుప్పకూలింది. ఈ ఘటనలో నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం సమయంలో విమానంలో ఆరుగురు ఉన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ఘటనకు దారి తీసిన చర్యలపై దర్యాప్తు చేస్తున్నామని అమెరికా మిలిటరీ సెంట్రల్ కమాండ్ తెలిపింది.

# ఏపీ ప్రభుత్వంపై మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించిన పేర్ని నాని

- మొదటి పేజి తరువాయి

అభివర్ణించిన పేర్ని నాని, ప్రభుత్వం అప్పుల విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతోందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పక్కా ఆధారాలతో నిజాలు మాట్లాడారని, వాటిని అబద్ధమని నిరూపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని సవాల్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3.27 లక్షల కోట్ల అప్పు చేసినట్లు జీవోలు ఉన్నాయని, కానీ అప్పులు కేవలం లక్ష కోట్లేనని తప్పుడు లెక్కలు చెబుతున్నారని మండిపడ్డారు. ఈ లెక్కలపై వారం రోజుల్లోగా స్పష్టత ఇవ్వాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్రంలో మహిళలపై అకృత్యాలు పెరుగుతున్నాయని, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మహిళను వేధిస్తే చర్యలు తీసుకోకపోగా, తిరిగి ఆమెపైనే కేసులు పెట్టడం దుర్మార్గమని విమర్శించారు. మహిళలను వేధిస్తే అదే వారికి చివరి రోజు అన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అలాగే హాస్టళ్లలో పిల్లలకు సరైన భోజనం అందడం లేదని, మైలవరం స్కూల్ ఘటనలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రత్యేక విమానాల్లో విదేశాలకు వెళ్లి క్రికెట్ చూస్తున్నారని, ఆయనకు విద్యార్థుల కష్టాలు పట్టడం లేదని అన్నారు. హెరిటేజ్ సంస్థ అప్‌గ్రేడ్ కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలంట అంటూ ధ్వజమెత్తారు. కరెంటు బిల్లుల్లో కూడా రాయితీలు కల్పిస్తున్నారని పేర్ని నాని ఆరోపించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు నియామకంపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమ సంబంధాల ఆరోపణలు ఉన్న వ్యక్తికి పవిత్రమైన టీటీడీ పదవి ఎలా ఇస్తారని నిలదీశారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూత

- మొదటి పేజి తరువాయి

చేయించుకుని ఇంటికి వెళ్లారు. ఆ తర్వాత ఆయన బాత్రూంలో పడిపోయినట్టు తెలుస్తోంది. హెచ్‌జే దొర తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు నిమ్స్ కు తరలించారు. అత్యవసర చికిత్స అందించినప్పటికీ డాక్టర్ల ప్రయత్నాలు ఫలించలేదు. 1965 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన హెచ్‌జే దొర శ్రీకాకుళం జిల్లాకు చెందినవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీజీపీగా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఆయన విశేష సేవలు అందించారు. ముఖ్యంగా, రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదాన్ని (నక్సలిజం) అణచివేయడంలో కీలక పాత్ర పోషించి గుర్తింపు పొందారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌గా,

సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గానూ జాతీయ స్థాయిలో పలు ఉన్నత పదవులు చేపట్టారు. దొర 1996లో డీజీపీగా ప్రమోషన్ పొందారు. ఆయన తన సుదీర్ఘ వృత్తి జీవితానుభవాలతో 'జర్నీ త్రూ టర్బ్యులెంట్ టైమ్స్' పేరుతో ఆత్మకథను కూడా రచించారు.

## కుటుంబం, బంధుమిత్రులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 13**

తిరుమల కలియుగ దై వం వెంకటేశ్వర స్వామిని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తమ కుటుంబ సభ్యుల, బంధుమిత్రులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే వేదాశీర్వచనాలు అందజేసి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి , దుగ్గా రమేష్ రెడ్డి, చలిచీమల శ్రీనివాస్ చౌదరి తదితరులు వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శనం చేసుకున్నారు.




# పెన్ పవర్

MARKAPURAM మార్కాపురం

మార్కాపురం - ప్రకాశం


# మోదీ, చంద్రబాబు రైతు బంధువులు

- అన్నదాతలను ఆదుకోవడంలో ఇద్దరూ ఇద్దరే
- అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధుల విడుదలలో ఎమ్మెల్యే ఇంటూరి
- కందుకూరు నియోజకవర్గంలో 31,853 మందికి 18.33 కోట్లు విడుదల
- కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు మెగాచెక్కు అందజేసిన ఎమ్మెల్యే





**కందుకూరు పెన్ పవర్ మార్చి 13:**

వ్యవసాయ రంగానికి జీవం పోయడంలో, రైతులను ఆదుకోవడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుంటున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా మూడో విడత నిధుల విడుదల కార్యక్రమం కందుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాగేశ్వరరావు, నియోజకవర్గంలోని 31,853 మందికి సంబంధించి 13.88 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ రైతులకు మెగాచెక్కును అందించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన రెండు మినీ ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేశారు. హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్గానిక్ ఫుడ్ స్టాల్స్ ను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు మండలంలోని 7,745 మంది రైతులకు 4.52 కోట్లు, గుడ్లూరు మండలంలోని 6,632 మంది రైతులకు 3.88 కోట్లు, వలేటివారిపాలెం మండలంలోని 6,365 మందికి 3.68 కోట్లు, లింగసముద్రం మండలంలో 5,764 మందికి 3.28 కోట్లు, ఉలవపాడు మండలంలో 5,347 మంది రైతులకు 2.96 కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 12.74 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 5.58 కోట్లు కేటాయించిందని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏపీలోని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేలు ఇస్తామన్న సూపర్ సిక్స్ హామీని సూపర్ హిట్ చేస్తూ ఈ ఏడాది చివరి విడతగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరావు చెప్పారు. 2025-26 సంవత్సరానికి రైతులకు మొత్తంగా 8,985.41 కోట్లు ఇస్తుండగా, ఇందులో రాష్ట్ర వాటా 6,560 కోట్లు, కేంద్ర వాటా 2,425 కోట్లు ఇస్తోందన్నారు. రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు, ఎరువులు అందజేయడం తోపాటు అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తోందని ఎమ్మెల్యే నాగేశ్వరావు వివరించారు. రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు, ప్రకాశం జిల్లాకు నీరు తీసుకురాబోయే వెలుగొండ ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. గతంలో పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టా ప్రాంతానికి నీరు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. వృధాగా సముద్రం పాలయ్యే నీటిని, రైతులకు ఉపయోగపడేలా చేయాలన్న ఉద్దేశంతో చంద్రబాబు కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల కోసం ఇంతగా కష్టపడుతున్న ఆయనకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలపాలని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్, ఐఎంసి సభ్యుడు బత్తిన సింహాద్రి, సిటిఆర్ఐ సీనియర్ శాస్త్రవేత్త అనురాధ, సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్ రావు, వ్యవసాయ శాఖ ఏడి శేషారెడ్డి, హార్టికల్చర్ ఏడిఏ జ్యోతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, మాదాల లక్ష్మీనరసింహం, నియోజవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజవర్గ బిజెపి అధ్యక్షుడు ఘట్టమనేని హరిబాబు, పోకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బలమైన పార్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి

### -ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్, మార్చి 13**

పార్టీ బలంగా ఉండాలంటే గ్రామస్థాయి నుంచి కమిటీలను బలమైన కమిటీలు ఏర్పాటు చేయాలని మాజీ శాసనసభ్యులు వైకాపా కందుకూరు నియోజ కవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజ కవర్గంలోని వివిధ మండలాల ముఖ్య నాయకులతో కమిటీ నిర్మాణాల సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయి కమిటీల నిర్మాణం గురించి చర్చించారు. గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలమైన కమిటీలను నియమించాలని నాయ కులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీని బలంగా తీర్చిదిద్దేందుకు అందరం ఐకమత్యంగా పనిచేద్దాం అని పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ జెండాను భుజాన వేసుకొని మోసిన కార్యకర్తలను గుర్తు ఉంచుకొని పనిచేద్దాం అని అన్నారు. మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీని విస్తృతంగా నిర్మాణం చేయుటకు నాంది పలుకుదామన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన వారికి పార్టీ పరంగా ఎల్లవేళలా అండగా నిలుస్తాం నాయకుల మధ్య ఎటువంటి అభిప్రాయ భేదాలకు తావు లేకుండా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కలిసి పని చేయాలని సూచించారు. సమావేశ అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలను అప్యాయంగా పేరుపేరునా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో అందరికీ మంచి జరుగుతుందని బుర్రా భరోసా కల్పించారు.

## ఘనంగా శ్రీ గోవిందమాంబ ఆరాధన



**దొనకొండ మార్చి 13 పెన్ పవర్**

మండల కేంద్రంలో స్థానిక విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ధర్మపత్ని శ్రీ గోవిందమాంబ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి శ్రీ గోవిందమ్మ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వాళ్లకు పంచామృత అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేసి శ్రీ గోవిందమాంబ వీరబ్రహ్మ అష్టోత్తర శతనామావళి సహస్రనామ అర్చనలు చూర్ణికా స్తోత్రంతో శోడ సోపచార పూజలు నిర్వహించి మహా నైవేద్యం సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రైతు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు

### అన్నదాతల కోసం మరో అడుగు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడవ విడత పంపిణీ









**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 13**

గిద్దలూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో అన్నదాత సుఖీభవ -- పి.యం. కిసాన్ 2025--26 మూడవ విడత పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ పులి . శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంపై ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజకవర్గం లోని 37,649 రైతులకు ఒక్కో రైతు కి 6000 రూపాయల చొప్పున మొత్తం అభ్యున్నతే ప్రభుత్వ 22,58,94,000 రూ పాయలు జమ చేయడం జరిగిం దన్నారు వెలుగొండ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఎకరాకు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు రైతు కొనుగోలు కేంద్రం ప్రారంభించి పరిశీ లించి తగు సూచనలు చేశారు రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా నీరు అందిస్తున్నందుకు, మార్కా పురం జిల్లా ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కు నియో జకవర్గం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. అన్నదాతలకు ఆర్థిక భరోసా కల్పించేం దుకు అన్నదాత సుఖీభవ - పీ.యం.కిసాన్ పథకం ద్వారా మూడవ విడత నిధులు విడుదల చేయడం రైతులకు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు,రైతులు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూలుకు సహకరించి పంచాయతీ అభివృద్ధికి పాటుపడండి -ఎంపిడిఓ ఖాసిం పీరా

**అర్ధవీడు, పెన్ పవర్, మార్చి 13**

ఇంటి పన్ను వసూలుకు సహకరించి పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని ఎంపిడిఓ ఖాసిం పీరా అన్నారు. శుక్రవారం మండల మహిళా సమైక్య కార్యాలయం నందు వివోఏలకు అక్షరాంధ్ర, ఇంటి పన్ను వసూలు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చదువుకునేందుకు అక్షరాంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏ లతోపాటు వాలంటీర్లు కూడా డ్వాక్రా సంఘ సభ్యులకు చదువు నేర్పించాలని కోరారు. ముఖ్యంగా సంతకం పెట్టడం, చదవడం, రాయడం, లెక్కలు చూసుకోవడం వంటివి ప్రత్యేకంగా నేర్పించాలని కోరారు. ఈ సెంటర్ల ద్వారా చదవడం, రాయడం, ప్రాథమిక గణితం నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు చేసి మహిళలకు సులభమైన విధానంలో పాఠాలు బోధిస్తున్నారు.





వయోజనుల విద్యాభివృద్ధి ద్వారా సమాజంలో అవగాహన పెరిగి గ్రామ అభివృద్ధికి కూడా దోహదపడు తుందని పేర్కొన్నారు. విఓఎలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామస్థులు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించేందుకు కృషి చేయాలని కోరారు. పంచాయితీ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు ప్రధానంగా ఇంటి పన్నుల ద్వారా సమకూరుతాయని తెలిపారు. గ్రామంలో రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య పనులు మెరుగుపరచడానికి పంచాయితీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రతి ఇంటి యజమాని తమ ఇంటి పన్నును సకాలంలో చెల్లించే విధంగా విఓఎ లు వారిని మోటివేట్ చేయాలని అన్నారు. ఎపిఎం రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు అక్షరాంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారికి చదువు నేర్పించేందుకు ప్రతి గ్రామ సంఘంలోని వాలంటీర్లచే చదువు నేర్పించడం జరిగిందని అన్నారు. వారికి సంతకం చేయడం, చదవడం, గణిత లెక్కలను చేసుకోవడం వంటివి నేర్చుకోవడం జరిగిందన్నారు. ఆయా సెంటర్ల నందు పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమేష్, సీసీలు గురవయ్య, శారద, అకౌంటెంట్ శ్రీదేవి, విఓఎలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరికి ఆహ్వానం



**కందుకూరు పెన్ పవర్ మార్చి 13**

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని అమరావతిలో ఆంధ్ర రాష్ట్ర సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనం, అందులో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 16వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ వేడుక జరుగుతుంది. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ సూచనతో, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ప్రారంభోత్సవ ఆహ్వానం అందింది. కందుకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ఆహ్వాన పత్రికను అందించగా.... కార్యక్రమానికి తప్పక హాజరవుతానని ఎమ్మెల్యే నాగేశ్వరావు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి దాతల సహాయం

**పుల్లల చెరువు, పెన్ పవర్ మార్చి 13**

పుల్లల చెరువు మండలంలోని ముటుకుల గ్రామంలో ఉన్న ముటుకుల–3 అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామ దాతలు ముందుకు వచ్చి అవసరమైన సామగ్రిని అందజేశారు.గ్రామానికి చెందిన గుంజి కిష్టయ్య,గోవిందమ్మ దంపతులు చిన్నారుల ఉపయోగార్థం ఒక బీరువాను అంగన్‌వాడీ కేంద్రానికి బహుమతిగా అందించారు.అలాగే బందారు కిష్టయ్య,లక్ష్మమ్మ దంపతులు పిల్లలు చదువుకునే పుస్తకాలను సక్రమంగా ఉంచుకునేందుకు ఒక బుక్ ర్యాక్‌ను విరాళంగా అందజేశారు.దాతలు అందించిన ఈ బీరువా, బుక్ ర్యాక్‌లతో అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల పుస్తకాలు, ఆటబొమ్మలు మరియు ఇతర విద్యాసంబంధిత సామగ్రిని భద్రపరచుకునే అవకాశం కలిగిందని అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. ఇప్పటివరకు పిల్లల పుస్తకాలు, ఆట వస్తువులు మరియు విద్యా సామగ్రిని నిల్వ చేసేందుకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో కొంత ఇబ్బంది ఎదురయ్యేదని, ఇప్పుడు దాతల సహకారంతో ఆ సమస్య కొంతవరకు పరిష్కారమైందని వారు అన్నారు.గ్రామంలోని చిన్నారుల విద్యాభివృద్ధి కోసం దాతలు చూపుతున్న సేవాభావం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడుతున్నారు.చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలకు ఇలాంటి సహాయాలు ఎంతో అవసరమని, గ్రామంలో సామాజిక సేవాభావం కలిగిన వారు ముందుకు రావడం మంచి పరిణామమని తెలిపారు. ఈ చర్య ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త పోట్ల మల్లేశ్వరి దేవి మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారుల అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి సహకరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు విద్య, పోషణతో పాటు ప్రాథమిక అలవాట్లను నేర్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందుకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండటం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆమె తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామంలోని ఇతర దాతలు, సామాజిక సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన వస్తువులు, విద్యా సామగ్రి అందించాలని ఆమె కోరారు. సమాజం నుంచి ఇలాంటి సహకారం అందితే గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల విద్యా అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు. గ్రామ దాతలు చూపుతున్న సేవా స్ఫూర్తి మరింత మందికి ప్రేరణగా నిలిచి, చిన్నారుల అభివృద్ధికి దోహదపడాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.





## శ్రీ మొల్ల జయంతి నిర్వహించిన బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ మర్చి 13**

గిద్దలూరు భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు, జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షులు దండు శ్రీనివాసులు ఆదేశాల మేరకు బిజెపి నాయకులు ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో లో పట్టణ కుమ్మరి ఆమము కట్ట దగ్గర మొల్ల జయంతి సందర్భంగా సామాజిక సభ్యుల మధ్య ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ కృష్ణ దేవారాయలు పరిపాలన కాలము లో రామాయణం ను సంస్కృతము నుండి తెలుగు లో అనువాదం చేశారని, కడపజిల్లా గోపవరం గ్రామానికి చెందిన కేశన్న కుమార్తే అని వారి జయంతి నిర్వహించుకోవడం శుభపరిణామము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, మాజీ ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి బాదుల్ల, రంగస్వామి దేవస్థానము సభ్యులు కొప్పుల నరసింహులు, పాతాల నాగేశ్వర స్వామి దేవస్థాన సభ్యులు రా చర్ల కాసులు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, జిల్లా ఓ బి సి మోర్చా కార్య వర్గ సభ్యులు నున్నా వీర చక్రము, సీనియర్ నాయకులు శివాపురం రవి కుమార్, సీనియర్ నాయకులు మునగనూరి రామకృష్ణ పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల పంపిణీ సమన్వయం కోసం స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి

**తహసిల్దార్ ను వినతి పత్రం అందజేసిన**

**ఇండియన్ గ్యాస్ ప్రతినిధి మునీర్**



**పొదిలి, పెన్ పవర్, మార్చి 13**

ప్రస్తుతం పరిస్థితుల్లో వివిధ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల బట్టి గ్యాస్ సిలిండర్ వినియోగదారులు బుకింగ్ కోసం ఎగబడటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందువల్ల గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయం పరిచేందుకు తమ ఏజెన్సీకి ఒక స్పెషల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేయాలని పొదిలి ఇండియన్ గ్యాస్ ప్రతినిధి ముల్లా మునీర్ తాసిల్దార్ కు ఒక వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఆయన మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణారెడ్డిని కలసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ కృష్ణారెడ్డి ఈ విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజా దర్బార్ పై ప్రజలకు నమ్మకం పెరిగింది

**టిటీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు**




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 13**

ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం పైప్రజలకు నమ్మకం పెరిగిందని, ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలొ ఆయన పాల్గొని ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వంలో అనేక వ్యవస్థలు ఉన్నాయని, ప్రజలు ఆయా సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టు తిరగకుండా అధికారులను ఒక చోటికిచేర్చి వెను వెంటనే సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ప్రజల అర్జీలను బుట్టదాఖలు చేసేదని, కూటమి ప్రభుత్వం జవాబు దారి తనంగా నిలిచిందని ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రధాన అజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజా దర్బార్ లొ వచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలొ ఎ యంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున, నాయకులు వేగినాటి శ్రీనివాస్, బోగోలు సుబ్బారెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధ తెలుగు కవయిత్రి ఆటూకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు

**ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర బి.సి.సంక్షేమ సంఘము మహిళ విభాగపు ప్రధాన కార్యదర్శి జాడి.శ్వేత**



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 13**

ఆటూకూరి మొల్ల (మొల్లమాంబ) 586 వ జయంతి వేడుకలు గిద్దలూరు పట్టణంలోని స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ లో రాష్ట్ర బి.సి.సంక్షేమ సంఘము మహిళ విభాగ ప్రధాన కార్యదర్శి జాడి. శ్వేత నిర్వహించి కవయిత్రి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... 16వ, శతాబ్దపు ప్రసిద్ధ తెలుగు కవయిత్రి, ఈమె సరళమైన, రమణీయమైన శైలిలో 'మొల్ల రామాయణం' రచించారని. కుమ్మరి కులానికి చెందిన ఈమె, కడప జిల్లా గోపవరంలో జన్మించారన్నారు. శ్రీ కృష్ణదేవరాయల కాలానికి చెందినవారని. మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన మొల్ల, తొలి తెలుగు కవయిత్రిగా గుర్తింపు పొందారన్నారు. మొల్ల రామాయణాన్ని అతి సరళమైన తెలుగులో రచించి పండితుల చేత సైతం ప్రశంసించబడిన 'మొల్ల రామాయణం' చాలా ప్రసిద్ధి చెందిందని.నిరుపేద కుమ్మరి కుటుంబంలో జన్మించినా, తన కవితా శక్తితో గొప్ప స్థానాన్ని పొందారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈమె జయంతిని ఘనంగా నిర్వహిస్తారన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో మహిళా కవులలో మొల్లమాంబకు అత్యున్నత స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ డైరెక్టర్ పి.మణి చైతన్య, 139 కులాల రాష్ట్ర జనరల్ సెక్రటర్ ఓ.వెంకటయ్య యాదవ్,గిద్దలూరు పట్టణ బీ.సీ.సంక్షేమ సంఘము అధ్యక్షుడు, శాలివాహన నాయకులు అద్దంకి. మధుసూధనరావు, శాలివాహన నాయకులు రాజారావు శంకర్,యడవల్లి.వెంకట నారాయణ, దగ్గుపాటి. శేఖర్,స్వర్ణపాటి. వెంకట కళ్యాణ్,బి.సి. మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

**ఎంఈఓ రాజాల కొండారెడ్డి**



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 13**

మండలంలోని ముండ్లపాడు ఆదర్శ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన తోట శ్రీనివాసులు పాఠశాలలో సమావేశాలకు మరియు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సుమారు రూ.25 వేల విలువ చేసే సౌండ్ సిస్టమ్ ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ రాజాల కొండారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె చెన్నయ్య దాతను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల్లో ముండ్లపాడు ఆదర్శ పాఠశాలకు దాతల సహకారం అధికంగా లభించడం ఆనందదాయకమని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలకు రంగులు వేయించి సహకరించిన గ్రామానికి చెందిన పులి రామచంద్రారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి.ఎస్.పురం ఎస్టీ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంటోనీ మాట్లాడుతూ పులి రామచంద్రారెడ్డి తన సొంత గ్రామానికే కాకుండా మండలంలోని విద్యార్థుల ప్రోత్సాహానికి కూడా ముందుండటం అభినందనీయమన్నారు.మండలంలోని ప్రతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వరుసగా రూ.15,000 /– లు, రూ.10,000/– లు, రూ.5,000/– లు నగదు ను అందిస్తానని ప్రకటించడం విద్యార్థులకు ప్రోత్సాహకరమని కొనియాడారు. పులి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె చెన్నయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో ప్రోత్సాహకరమని అన్నారు ఈ కార్యక్రమంలో సి ఎస్ పురం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ ఆంటోనీ, పాఠశాల మాజీ చైర్మన్ పులి రామచంద్రారెడ్డి, దాత తోట శ్రీనివాసులు, నారపరెడ్డి మాలకొండ రెడ్డి, యడ్ల ప్రసంగి, దర్శి రాజా, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ముస్లిం కుటుంబాలకు చేయూత

**పెన్ పవర్, కంభం మార్చి 13**

పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా పేదరికం వలన ప్రతిపైనవాడు పండుగ సంతోషాన్ని కోల్పోరాదు అన్న మొహమ్మద్ ప్రవక్త ప్రవచనాన్ని ఆదర్శంగా తీసుకొని గత 14 సంవత్సరాలుగా కంభం పట్టణంలోని చిన్న మసీదు వారి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత జకాత్ కిట్ల పంపిణీ చేశారు. చిన్న మసీదు వారు దాదాపు రూ. 2,40,000 రూపాయల జకాత్ నిధుల తో 200 మంది ముస్లిం పేదవారికి రంజాన్ పండుగ నేపథ్యంలో 19 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను తయారు చేసి అందజేయడం జరిగింది. నేల మీద ఉన్న వారిపై దయ చూపితే, ఆకాశంలోని వారు తమపై కరుణ చూపుతాడు అన్న దివ్య ఖురాన్ సూక్తిని అనుసరించి ప్రతి యేటా తాము నిర్వహించే ఈ కార్యక్రమం తమకు ఎంతో ఆత్మ సంతృప్తిని కలుగజేస్తుంది అని మసీదు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న మసీదు అధ్యక్షుడు డిష్ మున్నా,మహబూబ్ బేగ్, హఫీజ్ హంజా, మౌలానా ఆదిల్,అత్తార్ షేక్ హుస్సేన్(దాదా), బాజీద్ బాషా,మహబూబ్ ఖాన్,, షాకీర్,రఫీ మరి కొంత మంది ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ పరీక్షకు 22 మంది గైర్హాజరు

**స్క్వాడ్ బృందం తనిఖీ**

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 13**

ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల్లో భాగంగా 16 వరోజు శుక్రవారంనాడు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష నిర్వహించబడింది. భౌతిక శాస్త్రం –2 నిర్వహించబడింది. పరీక్ష కేంద్రాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ కొండా సత్యరామిరెడ్డి బృందం, కస్టోడియన్ వి. పూర్ణ చంద్రుడు తనిఖీ నిర్వహించారు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు ఎం. మురళీకృష్ణ,ఎ.అల్లూరయ్య,ఆర్. శిరీష కుమారి హాజరు వివరాలను తెలిపారు. పట్టణములోని మూడు పరీక్ష కేంద్రాలకు 494 మంది హాజరవ్వాల్సి ఉండగా 472 మంది హాజరు కాగా 22 మంది గైర్హాజరయ్యారు. కేంద్రాల వారీగా వివరాలిలా ఉన్నాయి. శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో 95 మందికి 93 మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరయ్యారు. శ్రీ జీవనజ్యోతి జూనియర్ కళాశాలలో 237 మందికి 229 మంది హాజరు కాగా 8 మంది గైర్హాజరయ్యారు.సాహితి జూనియర్ కళాశాలలో 162 మందికి గాను 150 మంది హాజరై,12మంది గైర్హాజరయ్యారు.

## విద్యార్థులు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులు కావలి



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 13**

తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా మేధస్సులో నింపుకుని పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సార్డ్స్ ఎపియం మందా మరియబాబు అన్నారు.మండలంలోని వీరభద్రపురం హైస్కూల్లో ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు 70 మందికి పరీక్ష అట్టలను పంపిణి చేసారు.సార్డ్స్ బలప్రకాశం ప్రాజెక్ట్ కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమన్ని నిర్వహించారు. వెనుకబడిన యస్సి, ఎస్టీ బీసీ. మైనారిటీ లను దృష్టిలో పెట్టుకొని సహాయ సహకారాలు విద్యార్థులకు అందించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు విద్యర్డులు పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**సి.ఎస్.పురం, పెన్ పవర్ మార్చి 13**

మండల కేంద్రంలోని సి.ఎస్.పురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో పదో తరగతి చదువుతూ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీలకు శుక్రవారం దర్శిగుంటపేట గ్రామానికి చెందిన నేదురుమల్లి మనోరమ్మ జ్ఞాపకార్థంగా ఆమె కుటుంబ సభ్యులు నేదురుమల్లి కిరణ్, నేదురుమల్లి ఐజాక్ పెన్నులు, పెన్సిళ్లు, జామెంట్రీ బాక్సులు తదితర పరీక్షలకు అవసరమైన సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థినీలకు ఎంతో కీలకమని, పరీక్షల సమయంలో అవసరమైన సామాగ్రిని అందించి సహకరించిన దాతలను అభినందించారు విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి విద్యాలయ సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

## -58 మంది లబ్ధిదారులకు 36.5 లక్షల విలువైన చెక్కులు అందించిన నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్ మార్చి 13**

వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 58 మందికి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులు మంజూరు కాగా సంబంధిత చెక్కులను కందుకూరులోని టిడిపి కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం అందజేశారు. వలేటివారిపాలెం మండలంలో 16మందికి - 8లక్షలు, ఉలవపాడు మండలంలో 5 మందికి -5.48 లక్షలు, లింగసముద్రం మండలంలో 27 మందికి - 17.22 లక్షలు, గుడ్లూరు మండలంలో 10మందికి - 5.76 లక్షలు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ నిధులు మంజూరు చేస్తోందని అన్నారు. పార్టీలకు అతీతంగా కందుకూరు నియోజకవర్గంలో ఆర్థిక సహాయాలు అందిస్తున్నామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నియోజకవర్గంలో ఇప్పటివరకు 31సార్లు చెక్కుల పంపిణీ జరిగిందని మొత్తం 1214 మంది లబ్ధిదారులకు 9.82 కోట్ల రూపాయలు అందించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారందరి తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



గడిచిన ఐదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్న జగన్మోహన్ రెడ్డికి, తమ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. నీటిపారుదల శాఖకు 100 రూపాయలు కూడా ఖర్చు పెట్టలేని చేతగాని పరిపాలన చేశారని, రాష్ట్రానికి రాజధాని లేకుండా కుట్ర చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చంద్రబాబు నేతృత్వంలో రాజధాని అమరావతిలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే ఇంటూరి తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం జిల్లాకు, కందుకూరు నియోజకవర్గానికి కృష్ణా నీటిని తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏడుపదుల వయసులో రోజుకి 20 గంటలు పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల టిడిపి అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 13**

గిద్దలూరు పట్టణంలోని షాదిఖానా ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షానేషా వలి ఆహ్వానం మేరకు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఉపవాసం (రోజ) ఉన్న ముస్లిం సోదరులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అన్ని మతాల మధ్య సౌభ్రాతృత్వం, ఐక్యత కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, కౌన్సిలర్ లు , వార్డు ఇంచార్జ్ లు,పార్టీ నాయకులు తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో నిర్వహించే బడారాత్ ప్రార్ధనలకు ముస్తాబు అయిన జామియా మసీదు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 13**

రంజాన్ మాసం మొదలైన 26 రోజులకు నిర్వహించే షబి ఏ ఖదీర్, లేదా తైతుల్ ఖదీర్ కు గిద్దలూరు పట్టణంలో ని జామియా మజీద్ ముస్తాబు అయింది. సోమవారం నాడు షబ్ ఏ ఖదీర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు భక్తి శ్రర్ధలతో ప్రార్ధనలు నిర్వహిస్తారు. బడరాత్ తరువాత ఐదు రోజులకు రంజాన్ పర్వదినం జరుపుకుంటారు. ఈకార్యక్రమం కోసం జామియా మజీద్ ను విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు.

# పదో తరగతి విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు ఎంతో ఉపయోగం

## విద్యా కమిటీ ఛైర్మన్ వెంకటరమణ

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 13**

ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు రాబోయే 2026-27 విద్యా సంవత్సరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్రిడ్జి కోర్సును సద్వినియోగం చేసుకోవాలని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ముద్దులూరి వెంకటరమణ విద్యార్థులకు సూచించారు. మండలంలోని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన బ్రిడ్జ్ కోర్సు ను శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా అంబవరం కొత్తపల్లికి చెందిన దాతలు ముప్పాళ్ళ భరత్, రమ్య దంపతులు అందజేసిన 2026-27 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదవబోయే 55 మంది విద్యార్థులకు సుమారు రూ. 5,000 విలువ గల పరీక్షా సామగ్రి, చేతిరాతను మెరుగుపరచుకునే ప్రత్యేక వస్తువులను వి.బైలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుంటిమడుగు లక్ష్మీనారాయణ దాత తరపున అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు పాఠశాలల మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ముందుగానే విద్యాబోధనలు ప్రారంభించడం శుభపరిణామమని



అన్నారు బ్రిడ్జి కోర్సు ద్వారా విద్యార్థులు ముందుగానే పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని పదవ తరగతి పరీక్షలకు సిద్ధం కావడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు విద్యార్థుల్లో పోటీ తత్వ భావన పెంపొందించి విద్యా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవు

## పొదిలి సీఐ రాజేష్ కుమార్



**పొదిలి, పెన్ పవర్, మార్చి 13**

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం రాత్రి ఆయన పట్టణంలోని పెద్ద బస్టాండ్ సెంటర్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు వాహనాల్లో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలన్నారు. అలాగే హెల్మెట్ ను తప్పనిసరిగా ఉపయోగించాలని ఆయన సూచించారు. వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించడం ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సిఐ రాజేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఎస్ ఐ రాజేష్, ఏ ఎస్ ఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాసరచన , చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన అల్లినగరం హైస్కూల్ విద్యార్థులు




**కొమరోలు పెన్ పవర్ మార్చి 13**

కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించిన వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ పథకంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనం పోటీలలో కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ పరిచి విజేతలుగా నిలిచారు. కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ లో ఎంపీడీవో రమేష్ బాబు పర్యవేక్షణలో గురువారం నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలకు అల్లినగరం హైస్కూల్ కు చెందిన పలువురు విద్యార్థులతో పాటు మండలంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. పోటీలలో అల్లినగరం హై స్కూల్ కు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచి ఎంపీడీవో రమేష్ బాబు ,కొమరోలు మండల విద్యాశాఖ అధికారి2 బొర్ర వెంకటరత్నం, పలువురు ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా తదితర అధికారుల చేతుల మీదుగా బహుమతులు ప్రశంసా పత్రాలు అందుకొని తాము చదువుతున్న పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టారు. వ్యాసరచన పోటీలలో అల్లినగరం హై స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని మున్ని ప్రథమ బహుమతిని పొందింది .చిత్రలేఖనం పోటీలలో అదే పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని స్వాతి ద్వితీయ బహుమతికి ఎంపికై బహుమతి అందుకున్నది. కాగా వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో అల్లినగరం హై స్కూల్ కు చెందిన 6,7 ,8 తరగతులకు చెందిన ముగ్గురు విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులకు ఎంపికై బహుమతులు అందుకున్నారు. కాగా శుక్రవారం అల్లినగరం హైస్కూల్లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ, ఉపాధ్యాయులు జనార్దన్ రాజు, పిచ్చయ్య, చంద్రమోహన్,,శివరాం ,హరి కుమార చౌదరి ,కృష్ణమూర్తి, శ్రీనివాసులు, ఆదిలక్ష్మి, బోధనేతర సిబ్బంది ఫకీరయ్య, అశ్వినీ దేవి తో పాటు అల్లినగరం గ్రామ పెద్దలు ,విద్యార్థుల తల్లిదండ్రులు విజేతలను అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచి పాఠశాలలు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టడం పాఠశాలకే గర్వకారణమని ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ తెలిపారు.

# ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- పెద్దమసీదులో విందు కార్యక్రమం
- ముస్లిం సోదరులతో కలిసి దువా చేసిన ఎమ్మెల్యే
- స్వయంగా వడ్డించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు
- భారీగా తరలివచ్చిన ముస్లింలు, నేతలు,కార్యకర్తలు



**కందుకూరు పెన్ పవర్ మార్చి 1**



రంజాన్ పండుగను పురస్కరించుకుని, కందుకూరు పట్టణంలోని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పెద్ద మసీదులో దువా తరువాత, ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ఖర్జూరాలు తినిపించి ఉపవాసాన్ని ముగింప చేశారు. అందరినీ పేరుపేరునా పలకరిస్తూ, వారికి స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, టిడిపి నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. రంజాన్ పండుగను ముస్లింలు అత్యంత పవిత్రంగా భావిస్తుంటారని, 40 రోజులపాటు కఠిన నియమాలతో ఉపవాసాలు ఉండడం గొప్ప విషయమని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. గత ఎన్నికల్లో ముస్లిం సోదర సోదరీమణులు అందించిన సహకారాన్ని తాను ఎప్పటికీ మరిచిపోనని తెలిపారు. మసీదు, ఈద్గా, ఖబరస్తాన్ లాంటి చోట్ల అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు కేటాయిస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, షేక్ మున్న, షేక్ రూబీ, షేక్ సలాం, ముస్లిం మత పెద్దలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ఒక వరం

## బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి



**మార్కాపురం పెన్ పవర్ మార్చి 13**

అన్నదాతల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 22వ విడతను దేశవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందిస్తూ రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోనే నిధులు జమ కావడం వల్ల పారదర్శకత పెరిగిందని తెలిపారు. రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగం పురోగతే దేశాభివృద్ధికి మూలస్తంభమని ప్రధాని నరేంద్ర మోదీ భావిస్తూ రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మోదీ ప్రభుత్వం రైతు పక్షపాతిగా మారిపోయిందని అన్నారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం గట్టి కృషి

## మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

**పొదిలి, పెన్ పవర్, మార్చి 13**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి గట్టి కృషి చేస్తుందని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం నాడు మండలంలోని కుంచేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నుముక అయిన రైతు అన్ని విధాల సుభిక్షంగా ఉన్నప్పుడే, దేశాభివృద్ధి కూడా ఆశించిన మేరకు జరుగుతుందన్నారు. అందువల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగపరచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ డేవిడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మార్కెట్



కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, తెలుగుదేశం నాయకులు పి గోవిందరెడ్డి, బాదం రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ ఆవిష్కరించిన సినీ నటి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 13:** శ్రీకాకుళం పట్టణంలోని పాలకొండ రోడ్డులో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన సినీ నటి రెజీనా కసాండ్రాతో కలిసి మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు శ్రీకాకుళం టూ టౌన్ పోలీసులు. "డ్రగ్స్ వద్దు బ్రో", "నారీ శక్తి", "శక్తి యాప్" పోస్టర్లను సినీ నటి రెజీనా కసాండ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలో డ్రగ్స్ వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసు వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మి, పోలీసు సిబ్బంది , యువత పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

- విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం
- ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జేసీ వెల్లడి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 13** : విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జె.సి. యశ్వంత్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులలో కనీస విద్యా సామర్థ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. స్థానిక డీవీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుల స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జె.సి. ముఖ్యఅతిథిగా పాల్గొని, విద్యావ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులు, పాఠశాలల అభివృద్ధిపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, 'నాడు-నేడు' పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు వంటి పలు అంశాలపై సమీక్షించారు. రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హెచ్.ఎం.లకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతి వేడుకలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,పార్వతీపురం. మార్చి 13** : తెలుగు సాహితీ వనంలో రామాయణాన్ని మధురంగా అందించిన మహాకవి ఆతుకూరి మొల్ల జయంతి వేడుకలు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర డైరెక్టర్ ఆదేశాల మేరకు, స్థానిక బీసీ సంక్షేమ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10:00 గంటలకు ఈ రాష్ట్ర స్థాయి వేడుక నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బీసీ సంఘ నాయకులు కురిటి యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, మొల్ల గారి చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి, దీప ప్రజ్వలన చేశారు. సామాన్య కుటుంబంలో జన్మించి, పట్టుదలతో రామాయణాన్ని సరళమైన తెలుగులో రచించి అక్షర రూపం ఇచ్చిన మొల్ల గారు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారి పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి. కార్యాలయ సిబ్బంది మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొని మొల్ల గారికి ఘన నివాళులర్పించారు.

సామాజిక చైతన్యంలో కవుల పాత్రను, ముఖ్యంగా మహిళా కవయిత్రుల గొప్పతనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇ. అప్పన్న కార్యాలయ సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆయుర్ జీవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు




**110 మందికి ఉచిత వైద్య పరీక్షలు క్యాన్సర్‌పై అవగాహన**

**విశాఖ, మార్చి 13 (పెన్ పవర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుర్ జీవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జండా చెట్టు కమ్యూనిటీ హాల్‌లో మెగా మెడికల్ క్యాంపు మరియు క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ మెడికల్ క్యాంపులో ప్రజలకు క్యాన్సర్‌కు సంబంధించిన పాప్ స్మియర్ పరీక్ష, ఈసీజీ, షుగర్ టెస్ట్, బీపీ చెక్-అప్ వంటి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, డాక్టర్ల పర్యవేక్షణలో అవసరమైన మందులను అందజేశారు. అదేవిధంగా సిప్లా కంపెనీ సహకారంతో ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని పరీక్షించే ప్రత్యేక పరీక్షలను కూడా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా ప్రెసిడెంట్ ఎల్. శ్రీనివాస్ మరియు కే. ప్రభుదాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ, క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి వినూత్నమైన మెగా మెడికల్ క్యాంపును నిర్వహించిన ఆయుర్ జీవ ఫౌండేషన్ ఫౌండర్ ఎస్. సుబ్బలక్ష్మిని అభినందించారు. ముఖ్యంగా ఊపిరితిత్తుల పరీక్షలను నిర్వహించడం అరుదుగా జరుగుతుందని, అలాంటి సేవలను జండా చెట్టు ప్రాంత ప్రజలకు అందించడం అభినందనీయమని తెలిపారు.

కే. ప్రభుదాస్ మాట్లాడుతూ, ఈ క్యాంపు ద్వారా సుమారు 110 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు ఈసీజీ వంటి ముఖ్యమైన పరీక్షలు అందించడం గొప్ప సేవగా పేర్కొంటూ ప్రాంత ప్రజల తరపున ఆయుర్ జీవ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయుర్ జీవ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎస్. సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, క్యాంపు విజయవంతం కావడానికి సహకరించిన అతిథులు, సిప్లా కంపెనీ ప్రతినిధులు మరియు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సరైన ఆహారం మరియు సమయానుకూలంగా చేయించుకోవాల్సిన పరీక్షల గురించి ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా ఎల్. శ్రీనివాస్, కే. ప్రభుదాస్ మరియు వైద్యుల చేతుల మీదుగా క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆయుర్ జీవ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎస్. సుబ్బలక్ష్మి, ఏరియా ప్రెసిడెంట్ ఎల్. శ్రీనివాసరావు, ప్రభుదాస్, ఫౌండేషన్ సభ్యురాలు టీ. పవిత్ర, మెడికవర్ ఆర్గనైజర్ డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## హుకుంపేట సర్పంచ్ మీ సేవలు అభినందనీయం అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం.

- హుకుంపేట సర్పచ్ ను సన్మానించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం.

**హుకుంపేట పెన్ పవర్ మార్చి 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం. రానున్న ఏప్రిల్ 2 తేదీ తో సర్పంచుల పదవీకాలం ముగిస్తున్న తరుణంలో హుకుంపేట పంచాయతీ సర్పంచ్ సమ్మెడా వెంకట పూర్ణిమ సేవలను గుర్తించిన అరుకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం దుశాల్వాతో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా గత ఐదు సంవత్సరాలుగా హుకుంపేట పంచాయతీకి ఆమె. విశ్లేషమైన సేవలు అందించారని అన్నారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో రాజకీయాల్లో బలంగా ఎదగాలని ఆమెను దీవించారు. దీంతో ఆమె హృదయపూర్వకంగా కృతజ్ఞులను తెలిపారు



# వార్డ్ లో అభివృద్ధి పనులు శరవేగం



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 13** జీవీఎంసీ 66 వార్డులో ఇందిరా కాలనీ అజిమాబాద్ నందు సుమారు 20 లక్షల రూపాయలతో గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ కృషితో సిసి రోడ్లు, సిసి డ్రైనేజీలు వేయడం జరుగుతుందని , సిసి రోడ్లు డ్రైన్లు పనులు పరిశీలించడానికి 66 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ పనులను పరిశీలించారు.స్థానిక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ నాయకత్వంలో గాజువాక సంక్షేమం , అభివృద్ధిలో ముందుకు దూసుకు వెళ్తుందని ప్రజలు ఏ సమస్య చెప్పిన వెంటనే పరిష్కారం చేస్తున్నారని కితాబు నిచ్చారు . శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో 66 వార్డు మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు స్వర్ణపుడి సత్యనారాయణ, వార్డ్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు ఆన్సర్ వల్లి, వార్డ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సాదురావ్ , స్థానిక ప్రజలు సిలార్ ,మదీనావళి, రాజు, అప్పారావు ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 69వ వార్డు అభివృద్ధి వివరించిన కార్పొరేటర్ గోవిందరెడ్డి

**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,మార్చి 13 :**జీవీఎంసీ 69వ వార్డు ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు . రాజకీయ నాయకుడిగా ప్రజలు సమస్యలతో తన వద్దకు వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారించడానికి ప్రయత్నించాను అన్నారు .

హరిజన జగ్గన్నపాలెం ప్రాంతంలో చిన్న వర్షం పడినా గ్రామంలోకి వరద నీరు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని చెప్పారు. 2021లో బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించి, వరదనీరు గ్రామంలోకి రాకుండా సరైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేసి నీటి ప్రవాహాన్ని మళ్లించామని తెలిపారు. వార్డు పరిధిలో ఆసుపత్రి సదుపాయాలు, వీధి దీపాలు, రహదారులు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తె. కార్పొరేటర్‌గా తనవంతు కృషి చేసి 69వ వార్డును మంచి అభివృద్ధి దిశగా తీసుకువెళ్లామని ,ఈ సందర్భంగా మార్చి



15వ తేదీ సాయంత్రం 3 గంటలకు భారీ ర్యాలీ మరియు అభివృద్ధి ఉత్సవాన్ని నిర్వహించన్నామని అనంతరం భోజన విందు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం అందరూ అహ్వానిస్తున్నామని మీడియా ప్రతినిధులు సమావేశం తెలిపారు .

## అన్నదాత సుఖీభవ 3వ విడత నిధుల విడుదల: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - కిమిడి కళావెంకటరావు


**చీపురుపల్లి, పెన్ పవర్ మార్చి 13:**ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మూడవ విడత నిధులను విడుదల చేసి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపారని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి శాసనసభ్యులు లికిమిడి కళావెంకటరావు లి పేర్కొన్నారు.

ఈరోజు పెనుబర్తి జంక్షన్‌లోని ఖా= కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లికిమిడి కళావెంకటరావు మరియు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి లికిమిడి రామ్ మల్లిక్ నాయుడు లి పాల్గొని, మూడవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఈ సందర్భంగా కళా వెంకటరావు మాట్లాడుతూ:**

- రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోంది.
- ఇప్పటికే రెండు విడతల్లో రైతులకు రూ. 14,000 అందించగా, నేడు మూడవ విడతగా మరో రూ. 6,000 నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.
- దీంతో ఏడాది కాలంలోనే ఒక్కో రైతుకు ప్రభుత్వం తరపున మొత్తం రూ. 20,000 ఆర్థిక సాయం అందించి, రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకుంది.
- అన్నదాతల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మరిన్ని విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోబోతోందని వారు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు పైల బలరాం గరివిడి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సురేష్ బాబు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు.



## పోక్సో కోర్టులో ఈనెల 31న కోర్టు ఆస్తుల బహిరంగ వేలం

**విజయనగరం, మార్చి 13:**విజయనగరం జిల్లా పోక్సో కోర్టులో వివిధ క్రిమినల్ కేసులకు సంబంధించి ప్రభుత్వం జప్తు చేసిన ఆస్తులు (వివిధ రకాల మొబైల్ ఫోన్లు) విక్రయానికి ఈనెల 31వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కోర్టు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న ఈ వస్తువులను మార్చి 31వ తేదీ సాయంత్రం 4:30 గంటలకు బహిరంగ కోర్టు ప్రాంగణంలోనే వేలం వేయనున్నారు. ఆసక్తి గల వ్యక్తులు నిర్ణీత సమయంలోగా వేలంలో పాల్గొనవచ్చునని అధికారులు సూచించారు. వేలానికి సంబంధించి ఇతర వివరాల కోసం విజయనగరం పోక్సో కోర్టు కార్యాలయంలో సంప్రదించవచ్చు.

## ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ధ్యేయం :ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు




**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి13.**

చీపురుపల్లినియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటిని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చీపురుపల్లి శాసనసభ్యులు శ్రీ కిమిడి కళావెంకటరావు పేర్కొన్నారు. శనివారం చీపురుపల్లిలోని తన కార్యాలయంలో ఆయన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా పింఛన్ల మంజూరులో సాంకేతిక సమస్యలు. తాగునీరు మరియు డ్రైనేజీ సమస్యలు. రైతులకు సంబంధించిన సాగునీటి ఇబ్బందులు. వ్యక్తిగత సహాయం మరియు ఆరోగ్య శ్రీ సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు.

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే కళావెంకటరావు అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిబంధనల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం వహించకూడదని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను చేరవేసేలా కృషి చేస్తోంది. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నేను నిరంతరం అందుబాటులో ఉంటాను. ప్రతి వినతిని పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తాను అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తిరుమలలో మరో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్

**తిరుమల మార్చి 13 పెన్ పవర్:**
టీటీడీ తిరుమలలో ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని టీటీడీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీఆలయాలు, సత్రాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాల భద్రతను పర్యవేక్షించేందుకు, భక్తుల భద్రత, నిఘా కోసం రూ.10.75 కోట్ల అంచనా వ్యయంతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలనిపాలకమండలి సమావేశంలో నిర్ణయించారు. తిరుపతిలోని అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఆవరణలో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.తిరుమల మినహా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాలతో పాటుగా ఇతర సంస్థలు,సత్రాలు, కళ్యాణ మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు కనెక్ట్ చేస్తారు. ఇక్కడి నుంచి భద్రతాపరమైన అంశాలపై రియల్ టైమ్ రివ్యూ ఉంటుంది. తిరుపతిలోని టీటీడీ అడ్మినిస్ట్రేటివ్ భవనంలోడేటా సెంటర్ ఉంది.. దానికి పశ్చిమవైపు ఉన్న ఖాళీ స్థలంలో మూడు అంతస్తుల్లో ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్

రాబోయే రోజుల్లో చాలా కీలకంగామారుతుందంటున్నారు.ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ మొదటి అంతస్తులో సర్వర్ రూమ్‌తో పాటుగా యూపీఎస్ రూమ్, స్టోర్‌లు ఏర్పాటు చేస్తారు. రెండో అంతస్తులో టీటీడీ ఆలయాల కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉంటుంది.మూడో అంతస్తులో టీటీడీ విద్యా సంస్థలు, సోషల్ మీడియా వంటి విభాగాల కమాండ్ కంట్రోల్ కోసం కేటాయిస్తారు. ప్రస్తుతానికి రూ.10.75 కోట్ల అంచనాతో టెండర్లు పిలవనున్నారు. భవన నిర్మాణానికి, మౌలివసతులకు కలిపి రూ.6.15 కోట్లు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఏసీ సౌకర్యం కోసం రూ.2.30 కోట్లు, యూపీఎస్, బ్యాటరీలకు: రూ.1.30 కోట్లు అవుతుందని భావిస్తున్నారు. త్వరలోనే డీపీఆర్ రెడీ చేసిటెండర్లను

పిలిచే అవకాశం ఉంది.తిరుమలలో ఇప్పటికే ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. గతేడాది సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సెంటర్‌న ప్రారంభించారు. తిరుమల శ్రీవారిదర్శనానికి వచ్చే భక్తుల ఇబ్బందులకు చెక్ పెట్టేలా వైకుంఠం-1 కాంప్లెక్స్‌లో దీనిని ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ ద్వారా భక్తుల రద్దీ నియంత్రణ, వసతి, భద్రతను పర్యవేక్షిస్తారు. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వేటుకు సిద్ధమవుతున్న అధినేత

**విజయవాడ, మార్చి 13, పెన్ పవర్: :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక దిశగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. నలుగురు ఎమ్మెల్యేలపై వేటు వేయడానికి చంద్రబాబు సిద్ధమవుతున్నారు. అయితే వేటు ఏ రూపంలో ఉంటుంది?ఎవరిపై ఉంటుందన్న చర్చ ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో జోరుగా జరుగుతుంది. ఇటీవల చంద్రబాబు నాయుడు టీడీపీ ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్షించారు. గతంలో నలభై మంది ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తినిచంద్రబాబు వ్యక్తం చేశారు. ఆ నలభై మంది ఎమ్మెల్యేలతో చంద్రబాబు పిలిచి వన్ టు వన్ మాట్లాడారు. పనితీరు మెరుగు పర్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆ నేపథ్యంలో మరోసారి చంద్రబాబు నాయుడుఎమ్మెల్యేల పనితీరుపై సమీక్ష జరిపారు.మద్యం కేసుఎమ్మెల్యేలు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడం, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం, తమ వ్యాపారాలకే

పరిమితం కావడంతో పాటు నియోజకవర్గంలో ఇసుక, మద్యం వంటి వాటిల్లో ఆరోపణలు ఎదుర్కొనడం వంటి వాటిపై కేంద్ర పార్టీ నుంచి మాత్రమే కాకుండా నిఘా వర్గాల ద్వారా నివేదికను తెప్పించుకున్నారు. ఎమ్మెల్యేలపనితీరు బాగా లేకపోతే, వారిపై ప్రజల్లో అసంతృప్తి పెరిగితే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం కష్టమని భావించి ఎమ్మెల్యేల పనితీరుపైనే చంద్రబాబు ఎక్కువ ఫోకస్ పెట్టారు. తన తెలుగుదేశం పార్టీకి చెందిన 130మందికి పైగా ఎమ్మెల్యేల్లో నలభై మందిపై ప్రజలు పెదవి విరుస్తున్నారని, ఆ నియోజకవర్గాల్లో ఫ్టీ ఇబ్బందులు ఎదుర్కొంటుందని గుర్తించారు.నష్ట నివారణ చర్యల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లయినాపార్టీ పనితీరును మార్చుకోని నలభై మంది ఎమ్మెల్యేలను గుర్తించి తిరిగి వారి పనితీరును సమీక్షించిన చంద్రబాబు అందులో నలుగురు మాత్రం పార్టీ లో ఉంటే ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువ అని భావిస్తున్నారు.దీంతో ఆ నలుగురిపై చర్యలు తీసుకోవాలని సిద్ధమయ్యారు. కోస్తా జిల్లా నుంచి ఇద్దరు, రాయలసీమ జిల్లా నుంచి ఒకరు, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి మరొకరు ఈ వేటు పడే వారిలో ఉన్నట్లు సమాచారం. వీరికి ఫైనల్‌వార్నింగ్ కూడా పూర్తి కావడంతో ఇక ఉపేక్షించి లాభంలేదని భావించిన చంద్రబాబు త్వరలోనే ఆ నలుగురిపై సస్పెన్షన్ వేటు వేసి, ఆ నియోజకవర్గాలకు పార్టీ ఇన్ ఛార్జులను నియమిస్తారన్న టాక్ పార్టీలో బాగానడుస్తుంది. ఆ నలుగురు ఎవరన్న దానిపైనే ఇప్పుడు టీడీపీలో ఉత్కంఠ నెలకొంది.

## చందానగర్లో 'అను ఫర్నిచర్'లో భారీ అగ్ని ప్రమాదం

**విజయవాడ, మార్చి 13, పెన్ పవర్: :** చందానగర్లోని అను ఫర్నిచర్ షాపులో గురువారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షాపులో ఒక్కసారిగా మంటలు ఎగసిపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. షాపులో ఉన్న ఫర్నిచర్ సామగ్రి మంటల్లో కాలిపోవడంతో భారీ నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## బొత్స కొడుకు Vs కూతురు.. ఇద్దరిలో చీపురుపల్లి ఎవరికి?



**విజయవాడ, మార్చి 13, పెన్ పవర్: :** వైసీపీ సీనియర్ నేత, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రస్తుతం విశాఖ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి బొత్స ఎమ్మెల్సీగా ఉన్నారు. ఈ పదవీకాలం వచ్చే ఏడాదితో పూర్తికావస్తోంది. మళ్లీ ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికయ్యే పరిస్థితులు దాదాపు కనిపించడం లేదని అంటున్నారు. ఇదే సమయంలో బొత్స ఆరోగ్యంపై నెలకొన్న సందిగ్ధత వల్ల ఆయన భవిష్యత్తులో రాజకీయాల్లో కొనసాగే పరిస్థితిపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ ఒత్తిడి కారణంగా బొత్స తరచూ అస్వస్థతకు గురవుతున్నారు. అంతేకాకుండా ఆయన వయసు కూడా ఏడు పదులు దాటుతోంది. దీంతో ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకోవాలని బొత్స ఆలోచిస్తున్నారని అంటున్నారు. ఈ కారణంగానే ఆయన తన వారసులుగా కుమారుడు డాక్టర్ సందీప్, కుమార్తె డాక్టర్ అనూషను రంగంలోకి దింపారని చెబుతున్నారు.బొత్స ప్రస్తుతం విశాఖ కేంద్రంగా పనిచేస్తున్నారు. అయితే ఆయన సొంత నియోజకవర్గం విజయనగరంలోని చీపురుపల్లిపై పట్టు మాత్రం వదులుకోకూడదని భావిస్తున్నారని అంటున్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ఆ నియోజకవర్గం నుంచి బొత్స వారసులుగా ఎవరు పోటీ చేస్తారనేది సస్పెన్స్ క్రియేట్ చేస్తోంది. బొత్స ఫ్యామిలీ నుంచి ఇప్పటికే అర డజను మంది క్రియాశీల రాజకీయాల్లో ఉన్నారు. ఆయన భార్య, సోదరులు, మేనల్లుడు, మేనకోడలి భర్త ఇలా అంతా గతంలో ఎమ్మెల్యే, ఎంపీ, జడ్పీ చైర్పర్సన్ వంటి పదవుల్లో ఉన్నారు. బొత్స సతీమణి ఝాన్సీలక్ష్మి గత ఎన్నికల్లో విశాఖ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు.వచ్చే ఎన్నికల్లో చీపురుపల్లి నుంచి బొత్స పోటీ చేసే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు. ఆయన బదులుగా చీపురుపల్లి నుంచి పోటీ చేయాలని భావించిన బొత్స మేనల్లుడు, విజయనగరం జడ్పీ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీనును విశాఖ జిల్లాలోని భీమిలి ఇంచార్జిగా పంపించారు. చీపురుపల్లి నియోజకవర్గాన్ని తన వారసులకు కట్టబెట్టాలనే ఆలోచనతోనే చిన్నశ్రీనును చీపురుపల్లి నుంచి తప్పించారని చెబుతున్నారు. ఆయనను భీమిలి పంపడం ద్వారా బొత్స వారసులకు లైన్ క్లియర్ చేశారని చెబుతున్నారు.అయితే బొత్స ఇద్దరు పిల్లల్లో ఎవరు చీపురుపల్లి నుంచి పోటీ చేస్తారనేదే ఇప్పుడు సస్పెన్స్ క్రియేట్ చేస్తోంది. గత ఎన్నికల్లోనే బొత్స కుమారుడు సందీప్ చీపురుపల్లి నుంచి పోటీ చేస్తారని భావించారు. అయితే ఆయనకు వైసీపీ అధిష్టానం చాన్స్ ఇవ్వలేదు. ఇక ఎన్నికల తర్వాత బొత్స కుమార్తె అనూష రంగంలోకి దిగారు. ఇటీవల కాలంలో నియోజకవర్గంలో ఎక్కువగా అనూష పర్యటిస్తున్నారు. దీంతో చీపురుపల్లి సీటును ఆమె కూడా ఆశిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో బొత్స ఇద్దరు పిల్లలు తండ్రి నియోజకవర్గాన్ని ఆశించడం, ఆ ఇద్దరిలో ఎవరికి బొత్స రైట్ చెబుతారనేది ఉత్కంఠగా మారిందని అంటున్నారు.2004లో చీపురుపల్లి నుంచి తొలిసారిగా బొత్స గెలిచారు. ఆ నియోజకవర్గంలో వ్యక్తిగతంగా ఓటు బ్యాంకు పెంచుకున్నారు. 2014, 2024 ఎన్నికల్లో బొత్స ఓడినప్పటికీ వ్యక్తిగత చరిష్మా కారణంగా నియోజకవర్గంలో వేరొకరి జోక్యాన్ని బొత్స సహించలేరని అంటున్నారు. ఈ కారణంగా కుటుంబంలోనే ఇతరులను నియోజకవర్గం నుంచి దూరం పెట్టారని అంటున్నారు. అయితే అదే నియోజకవర్గం కోసం ఇప్పుడు కూతరు, కొడుకు పోటీ పడటమే ఆసక్తి రేపుతోందని అంటున్నారు. ఇద్దరిలో బొత్స మద్దతు ఎవరికి ఉంటుంది? ఆయన ఎలా సర్దుబాటు చేస్తారనేది చూడాల్సివుంది.

# స్టీల్ ప్లాంట్ కు వార్ ఎఫెక్ట్

**విశాఖపట్టణం మార్చి 13, పెన్ పవర్:**
పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ యుద్ధ పరిస్థితుల వల్ల అంతర్జాతీయంగా ఇంధన సరఫరాలో మార్పులురావడం, మన దేశీయ అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఇప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమను ఇబ్బందుల్లో పడేస్తోంది. ఇప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమను నడపడానికి అత్యంత కీలకమైనఎల్పీజీ సరఫరా నిలిచిపోయే పరిస్థితి రావడంతో, మోర పది రోజుల్లో ఉత్పత్తి మొత్తం ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. ఈ సంక్షోభంపై స్టీల్ అధికారులు, కార్మిక సంఘాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని స్టీల్ మెల్టింగ్ షాప్ అత్యంత కీలకమైన విభాగం, ఇక్కడ తయారైన స్టీల్ బ్లూమ్స్ అవసరమైన పరిమాణంలో కట్ చేయడానికి ఎల్పీజీని వినియోగిస్తారు. ప్రతి రోజూ సుమారు నాలుగు వేల బ్లూమ్స్ కట్‌చేయాల్సి ఉంటుంది. ఈ బ్లూమ్స్ కట్ చేస్తే బెడ్ ఖాళీ అవుతుంది. తద్వారా నిరంతరం కాస్టింగ్ ప్రక్రియ ఇబ్బంది లేకుండా సాగుతుంది. ఈ కటింగ్ ప్రక్రియలో ఎల్పీజీకి వేరే ప్రత్యామ్నాయం ఏదీ అందుబాటులో లేదు. ఒకవేళ గ్యాస్ సరఫరా ఆగిపోతే కటింగ్ ఆపవలసి ఉంటుంది. దీంతో ప్లాంట్ మొత్తంలో ఉత్పత్తి ప్రక్రియ ఆగిపోయే ప్రమాదం ఉంది. దీని వల్ల ప్లాంట్ ప్రతి రోజూ ఉత్పత్తి చేసే పది వేల టన్నుల ఫినిష్డ్ స్టీల్ ఆగిపోతుంది. ఇదిసంస్థకు భారీ ఆర్థిక నష్టాన్ని మిగులుస్తుంది. ప్లాంట్‌లో పనులు కోసం రోజుకు సుమారు 13 టన్నుల ఎల్పీజీ అవసరం. ప్లాంట్‌లో మొత్తం 325 టన్నుల ఎల్పీజీని దాచుకునే సౌకర్యం ఉంది. ప్రస్తుతం ప్లాంట్‌లో నిల్వలుచాలా తక్కువగా ఉన్నాయి. ఒక అంచనా




ప్రకారం 156 టన్నుల గ్యాస్ మాత్రమే ఉంది. ఉన్న నిల్వలు ప్రస్తుత వినియోగం ప్రకారం మరో పది రోజులకు సరిపోతాయి. పది రోజుల తర్వాత గ్యాస్ రాకపోతే ప్లాంట్ మూతపడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇలాంటి సంక్షోభం ఎదుర్కోవడం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఇది మొదటిసారి కాదు. 2022లో దేశంలో బొగ్గు సంక్షోభం వచ్చినప్పుడు కూడా నెల రోజుల పాటు ప్లాంట్‌కు బొగ్గు అందలేదు. ఇప్పుడు అలాంటి పరిస్థితి మళ్లీ రిపీట్ అవుతోంది. పరిస్థితిని అధికారులు, కార్మిక సంఘాలు విశాఖ ఎంపీ భరత్‌కు వివరించారు. వెంటనే స్పందించిన భరత్ ఢిల్లీలోని కేంద్ర పెట్రోలియం శాఖఉన్నతాధికారులతో చర్చించారు. స్టీల్ ప్లాంట్‌కు గ్యాస్ సరఫరా నిలివేస్తే ఉత్పత్తి ఆగిపోతుందని వేల మందిపై ప్రభావం ఉంటుందని తెలియజేశారు. సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ విజ్ఞప్తికి అధికారులు సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.

# జువ్వలదిన్నె వద్ద ఫిషింగ్ హార్బర్

**నెల్లూరు మార్చి 13పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు వేదిక అయింది. దేశీయ సముద్ర సాంకేతికత , రక్షణ రంగ ఉత్పత్తిని బలోపేతం చేసే దిశగా, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌సమీపంలో ప్రపంచంలోనే మొట్టమొదటి అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ అండ్ సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటు కానుంది. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బోగోలు మండలం బంగాళాఖాతంతీరంలో ఈ కేంద్రాన్ని నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూమిపూజ నారా లోకేష్ చేతుల మీదుగా జరిగింది. దాదాపు 29.58 ఎకరాల విస్తీర్ణంలో మొదటి విడతగా చేపడుతున్న ఈ ప్రాజెక్టులో స్వయంప్రతిపత్తికలిగిన నౌకల నిర్మాణం , పరిశోధన మరియు అభివృద్ధి , షిప్ మెయింటెనెన్స్ అండ్ రిపేర్ వంటి అత్యాధునిక సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఉండనున్నాయి. ప్రధానంగా రక్షణ, వాణిజ్య , తీరప్రాంత భద్రతా అవసరాల కోసం మానవరహిత ఉపరితల నౌకలు, అటానమస్ అండర్ వాటర్ వెహికల్స్ డిజైన్ చేయడం, నిర్మించడంపై ఈ కేంద్రం దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెరైన్ రోబోటిక్స్ వంటి అధునాతనసాంకేతికతలను ఇక్కడ వినియోగించనున్నారు.ఈ కేంద్రం ఏర్పాటుతో రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా భారీ ఊతం లభించనుంది. దీని ద్వారా దాదాపు300 మందికి పైగా ఇంజనీర్లు, నేవల్ ఆర్కిటెక్టులు , ఇతర సాంకేతిక నిపుణులకు ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. అంతేకాకుండా, ఇక్కడి ఎంఆర్‌ఓఫెసిలిటీ వల్ల స్థానిక మత్స్యకారుల బోట్లు, కోస్ట్‌గార్డ్ , నేవీ నౌకల మరమ్మతులు వేగంగా జరిగి, పనిదినాల నష్టం తగ్గుతుంది. మత్స్యకారులకు రియల్ టైమ్ ఫిష్ లొకేషన్ మ్యాప్స్, శాటిలైట్ వెదర్ అలర్ట్స్ వంటి సాంకేతిక సాయం కూడా అందనుంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే నెల్లూరు జిల్లా అంతర్జాతీయ సముద్ర సాంకేతిక చిత్రపటంలో కీలక స్థానాన్ని ఆక్రమిస్తుంది. అత్యాధునికసెన్సార్ ఇంటిగ్రేషన్, నావిగేషన్ సిస్టమ్స్ మరియు రిమోట్ కంట్రోల్ టెక్నాలజీలతో రూపొందే ఈ నౌకలు సముద్ర నిఘా, మైన్ డిటెక్షన్ , లాజిస్టిక్స్ సపోర్ట్ వంటి కీలకమైన కార్యకలాపాల్లో దేశానికి రక్షణ కవచంలా మారనున్నాయి.

# 25 మంది ఎమ్మెల్యేల్లో కనిపించని మార్పు

**గుంటూరు, మార్చి 13,పెన్ పవర్:**
ప్రజాస్వామ్యంలో భారీ మెజార్టీ అనేది ఒక వరంలా కనిపించినప్పటికీ, సరైన నియంత్రణ లేకపోతే అది అధికార పార్టీకి శాపంగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఎదుర్కొంటున్న అంతర్గత సవాళ్లు, చంద్రబాబు నాయుడు హెచ్చరికలు ఈ దిశగానే సాగుతున్నాయి 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన అఖండ మెజార్టీ, క్షేత్రస్థాయిలో కొందరు ఎమ్మెల్యేలలో ఒక రకమైన అజాగ్రత్తను పెంచినట్లు కనిపిస్తోంది.ప్రతిపక్షం బలంగా లేకపోవడం, అసెంబ్లీకి రాకపోవడంతో, తిరుగులేని ఆధిపత్యం చూపిస్తూ మమ్మల్ని అడిగే వారే లేరు అనే ధోరణి కొందరిలో కనిపిస్తోంది. గతంలో చంద్రబాబు నాయుడు హెచ్చరించినట్లుగా, దాదాపు40 మంది ఎమ్మెల్యేల గ్రాఫ్ ఆశాజనకంగా లేకపోవడానికి ప్రధాన కారణం ఇదే. ప్రజలకు అందుబాటులో ఉండటం కంటే, ఇతర వ్యాపకాల్లో నిమగ్నమవ్వడం పార్టీకి దీర్ఘకాలికంగా నష్టం చేసే అంశం.చంద్రబాబు నాయుడుక్రమశిక్షణ విషయంలో ఎంత కఠినంగా మాట్లాడుతారో, రాజకీయ వ్యూహాల విషయంలో అంత వెయిట్ అండ్ వాచ్ విధానాన్ని అనుసరిస్తారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఆయన నిరంతరం సర్వేలు చేయిస్తూ, లోపాలనుసరిదిద్దుకోవాలని హెచ్చరిస్తూనే ఉన్నారు. మొత్తం నలభై మంది గీత దాటారని హెచ్చరికలు జారీ చేశారు.



వారిలో 15 మంది దారికి వచ్చినా, మిగిలిన 25 మందిలో మార్పు రాకపోవడం చంద్రబాబు నాయకత్వపటిమకు ఒక పరీక్షగా మారింది. ఇనుమును నానబెడతారు కానీ చర్య తీసుకోరు అనే విమర్శ ఆయనపై పాతదే. నిర్ణయం తీసుకోవడంలో చేసే జాప్యం, తప్పు చేస్తున్న వారికి పరోక్షంగా వెసులుబాటుకల్పించినట్లవుతోందని టీడీపీ వర్గాలు అంటున్నాయి.బలమైన ప్రతిపక్షం ఉన్నప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యేలు అప్రమత్తంగా ఉంటారు. ఎక్కడ తప్పు చేసినా ప్రతిపక్షం ఎండగడుతుందనే భయం ఉంటుంది. కానీఇప్పుడు ఏపీలో ప్రతిపక్షం యాక్టివ్‌గా లేకపోవడంతో, ఎమ్మెల్యేల ఆగడాలకు అడ్డులేకుండా పోతోందనే వాదన ఉంది. ఇసుక, భూ దందాలు లేదా స్థానిక వివాదాల్లో ఎమ్మెల్యేల ప్రమేయం పెరుగుతుండటం వల్ల ప్రభుత్వప్రతిష్ఠ మసకబారుతోంది. ప్రజలు ప్రతిపక్షాన్ని చూసి కాదు, అధికార పార్టీ ప్రవర్తనను చూసి తీర్పు ఇస్తారని నేతలు మర్చిపోతున్నారు. కనీసం నలుగురైదుగురు ఎమ్మెల్యేలపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబుభావించడం వెనుక ఒక బలమైన సందేశం ఉంది. తప్పు చేస్తే ఎవరినీ వదిలిపెట్టను " అని నిరూపిస్తేనే మిగిలిన వారు దారికి వస్తారు. అయితే, కూటమి రాజకీయాల్లో ఒక ఎమ్మెల్యేపై చర్య తీసుకోవడం వల్ల స్థానికసమీకరణాలు మారుతాయనే భయం చంద్రబాబును వెనక్కి లాగుతున్నట్లుగా కనిపిస్తోంది. కేవలం హెచ్చరికలకే పరిమితమైతే.. జరగాల్సిన నష్టం జరిగిపోతుందని, వచ్చే ఎన్నికల నాటికి ప్రజల్లో వ్యతిరేకత తీవ్రస్థాయికిచేరుతుందన్న ఆందోళన ఆ పార్టీలో ఉంది. చరిత్రను పరిశీలిస్తే, గతంలో అత్యధిక సీట్లు సాధించిన ప్రభుత్వాలు తమ సొంత ఎమ్మెల్యేల అతివిశ్వాసం వల్లే పతనమైన సందర్భాలు ఉన్నాయి. ఎమ్మెల్యేలు ప్రజలకు దూరం కావడం అనేది ఒక అంటువ్యాధి లాంటిది. ఒకరిని చూసి మరొకరు అక్రమాలకు పాల్పడితే, అది మొత్తం వ్యవస్థను కుప్పకూల్చుతుంది. అధిక మెజార్టీ ఉంది కదా అని ఎమ్మెల్యేలను సరిగ్గా దారిలో పెట్టలేకపోతే, ఆమెజార్టీయే టీడీపీకి భవిష్యత్తులో అతిపెద్ద బలహీనతగా మారే అవకాశం ఉంది. ద

# ప్రపంచకప్ జట్టులోని సంజు శాంసన్ ఫోటోని తొలగించిన టీమిండియా కెప్టెన్..








**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ 2026 విశ్వవిజేతగా టీమిండియా నిలిచింది. మార్చి8వ తేదీన అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పై 96 పరుగుల తేడాతో గెలిచి మూడోసారి పొట్టి కప్ ని ముద్దాడింది. ఈ ప్రపంచకప్ గెలవడంలో సంజూ శాంసన్ కీలక పాత్ర పోషించాడు. సూపర్--8లో వెస్టిండీస్ పై 97 పరుగులు, సెమీఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ పై 89 రన్స్ తో పాటు ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పై 89 పరుగులు చేశాడు. దీంతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును కూడా సంజు శాంసన్ కైవసం చేసుకున్నాడు. ఇండియన్ టీమ్ టీ20 వరల్డ్ కప్‌ను గెలవడంతో టెస్టు, వన్డే కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్ సోషల్ మీడియా వేదికగా భారత జట్టుకి శుభాకాంక్షలు చెప్పాడు. టీమిండియా ప్రపంచ కప్ ట్రోఫీని అందుకునే సమయంలో దిగిన ఫోటోను తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్టు చేశాడు. కానీ ఇప్పుడు ఈ ఫోటో పైనే తీవ్ర వివాదం కొనసాగుతుంది. గిల్ పోస్ట్ చేసిన ఫోటోలో సంజూ శాంసన్ కనిపించడం లేదని క్రికెట్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావాలనే ఫోటోలో శాంసన్‌ను గిల్ తీసివేశాడని కామెంట్స్ చేస్తున్నారు. టీమ్ లో గిల్ స్థానంలో సంజు శాంసన్ కి చోటు దక్కడం వలన కోపంతో ఉన్న టీమిండియా వన్డే, టెస్టుల కెప్టెన్ గిల్ ఇలా పగ తీర్చుకున్నాడుని తెలుస్తుంది. ఇక అదే రోజు సూర్యకుమార్ యాదవ్ పోస్ట్ చేసిన ఫోటోలో సంజూ శాంసన్ కనిపించడాన్ని ప్రస్తావిస్తున్నారు. అదే ఫోటోను గిల్ ఎడిట్ చేసి పోస్ట్ చేశాడా? అని క్వశ్చన్ చేస్తున్నారు. వాస్తవానికి శుభ్‌మన్ గిల్.. సంజు శాంసన్ ను ఫోటో నుంచి తొలగించే ఛాన్స్ లు చాలా తక్కువగా ఉన్నాయి. ఎందుకంటే టీ20 వరల్డ్ కప్ 2026 వేడుకల రోజున తీసిన చాలా ఫోటోలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. యశస్వి జైస్వాల్ కూడా టీమిండియాకు అభినందలు తెలుపుతూ చేసిన ఫోటోలోనూ సంజూ కనిపించలేదు..

# అన్ని టీమ్స్ ఈ రూల్స్ పాటించాల్సిందే.. ఐపీఎల్ ప్రారంభానికి ముందు బీసీసీఐ కఠిన ఆంక్షలు..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) 2026లో జరిగే 19వ ఎడిషన్ మరి కొద్ది రోజుల్లోనే ప్రారంభం కానుంది. మార్చి 28వ తేదీన బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) మధ్య మ్యాచ్‌తో మెగా టోర్నమెంట్ స్టార్ట్ అవుతుంది. మెగా టోర్నమెంట్ ప్రారంభానికి కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉండటంతో, భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) 10 ఫ్రాంచైజీలు అనుసరించాల్సిన కొన్ని కీలక సూచనలను జారీ చేసింది.క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. ఏ జట్టు కూడా ప్రత్యర్థి జట్టు ఉపయోగించిన అదే పిచ్‌పై ప్రాక్టీస్ చేయకూడదు, ఒకేసారి రెండు జట్లకు ప్రాక్టీస్ సెషన్‌లలు నిర్వహించొద్దు.. ప్రతి జట్టుకు కేటాయించిన ప్రాక్టీస్ సెషన్ కోసం కొత్త నెట్‌లు తప్పనిసరిగా అందించాలని బీసీసీఐ ఫ్రాంచైజీలకు సూచించింది. అన్ని ఫ్రాంచైజీ తన తొలి హోమ్ మ్యాచ్‌కు నాలుగు రోజుల ముందు నుంచి స్టేడియంలోని ప్రధాన పిచ్‌పై ప్రాక్టీస్ చేయకూడదని వెల్లడించింది. ఈ కాలంలో ప్రాక్టీస్ చేయడానికి ప్రత్యామ్నాయ మైదానాన్ని సంబంధిత రాష్ట్ర క్రికెట్ బోర్డు ఫ్రాంచైజీకి ఎలాంటి ఖర్చు లేకుండా అందించాలని తెలిపింది.ఐపీఎల్ సీజన్ కోసం పిచ్‌ను సిద్ధం చేయడానికి, సంబంధిత ఫ్రాంచైజీ యొక్క తొలి హోమ్ మ్యాచ్‌కు ముందు నాలుగు రోజులలో ప్రధాన పిచ్ పై ఎటువంటి ప్రాక్టీస్ సెషన్‌లు లేదా ప్రాక్టీస్ మ్యాచ్‌లు జరగకూడదు అని బీసీసీఐ పేర్కొనింది. ఈ కొత్త మార్గదర్శకాలు ఫ్రాంచైజీలకు సమయాన్ని సకాలంలో వినియోగించుకునేలా, పిచ్ పరిస్థితులను రక్షించడానికి రూపొందించబడ్డాయి.

# సన్‌రైజర్స్ లీడ్స్ జట్టులో పాక్ ప్లేయర్.. బీసీసీఐ రియాక్షన్ ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ లో జరగనున్న 'ది హండ్రెడ్' లీగ్ వేలంలో భాగంగా పాకిస్తాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ లీడ్స్ జట్టు రూ.2.34 కోట్లకు దక్కించుకున్న విషయం తెలిసిందే. దీనిపై భారత్ లో తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఓ భారతీయ ఫ్రాంచైజీ పాక్ ప్లేయర్‌ను కొనుగోలు చేయడంపై క్రికెట్ ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలంలో సన్‌రైజర్స్ సీఈవో కావ్య మారన్, హెడ్ కోచ్ డానియల్ వెట్టోరి పాల్గొన్నారు. దీంతో ఐపీఎల్ 2026లో కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆడే మ్యాచ్‌లను బాయ్‌కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. దీంతో ఎట్టకేలకు ఈ వివాదంపై బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా రియాక్ట్ అయ్యారు. ఇది ఐపీఎల్‌కు సంబంధించిన విషయం మాత్రం కాదు.. విదేశీ లీగ్‌లో జరిగిన వ్యవహారం.. అందువల్ల ఈ అంశంపై బీసీసీఐ జోక్యం చేసుకునే ఛాన్స్ లేదన్నారు. అది ఆ ఫ్రాంచైజీదే తుది నిర్ణయం అని స్పష్టం చేశారు. గతేడాది ఆపరేషన్ సింధూర్ సమయంలో అబ్రార్ ఇండియన్ ఆర్మీని విమర్శిస్తూ మైదానంలోనే రెచ్చిపోయాడు. అలాంటి సదరు పాక్ ప్లేయర్‌ను సన్‌రైజర్స్ లీడ్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేయడంపై పెద్ద ఎత్తున విమర్శలు కొనసాగుతున్నాయి. టీమిండియా వర్సెస్ -పాకిస్తాన్ మధ్య రాజకీయ ఉద్రిక్తతలతో 2008 తర్వాత ఇప్పటి వరకు పాక్ కి చెందిన ఏ అంతర్జాతీయ ఆటగాడు కూడా ఐపీఎల్ టోర్నీలో ఆడలేదు. కానీ ప్రపంచంలోని ఇతర టీ20 లీగ్‌లలో మాత్రం ఐపీఎల్ యాజమాన్యంలోని జట్లు పాకిస్థాన్ ప్లేయర్స్ ని తీసుకున్న విషయం తెలిసిందే.

# 'రామాయణ 2'.. నితేష్ తివారీ ధీమా వెనుక అసలు కథేంటి?



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఒక భారీ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్తుందంటేనే ఎన్నో లెక్కలు ఉంటాయి. అలాంటిది పార్ట్ 1 విడుదల కాకముందే, రెండో భాగం షూటింగ్ మొదలుపెట్టడం అనేది మామూలు విషయం కాదు. గతంలో రాజమౌళి 'బాహుబలి'కి, మణిరత్నం 'పొన్నియిన్ సెల్వన్'కు ఇలాంటి సాహసమే చేశారు. ఇప్పుడు నితేష్ తివారీ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'రామాయణ' విషయంలో అదే బాటలో పయనిస్తున్నారు. అసలు మొదటి భాగం ఫలితం తెలియకుండానే రెండో భాగంపై ఇంతటి ధీమా చూపించడం వెనుక ఉన్న రహస్యం ఏంటనేది ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ?దీనికి ప్రధాన కారణం లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఒక ప్రత్యేక స్క్రీనింగ్ అని తెలుస్తోంది. పార్ట్ 1 కి సంబంధించిన రఫ్ కట్‌ను అక్కడ ప్రదర్శించగా, విజువల్స్ కథా గమనం చూసి మేకర్స్ షాక్ అయ్యారట.

హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వాల్యూస్‌తో సినిమా అద్భుతంగా వచ్చిందనే నమ్మకం కలగడంతో, ఏమాత్రం ఆలస్యం చేయకుండా పార్ట్ 2 పనులను వేగవంతం చేశారు. రణ్బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా ఇప్పటికే తమ పాత్రల్లో పరకాయ ప్రవేశం చేయడంతో, అదే ఫ్లోలో లంక ప్రయాణానికి సంబంధించిన కీలక ఘట్టాలను కూడా పూర్తి చేయాలని దర్శకుడు భావిస్తున్నారు.?ఇలా రెండు భాగాలను ఏకకాలంలో ప్లాన్ చేయడం వెనుక ఒక బలమైన ప్లస్ పాయింట్ ఉంది. నటీనటుల లుక్స్ వారి బాడీ లాంగ్వేజ్‌లో ఎటువంటి తేడా రాకుండా జాగ్రత్త పడవచ్చు. ముఖ్యంగా రామాయణం లాంటి ఇతిహాసాన్ని వెండితెరపై చూపిస్తున్నప్పుడు కంటిన్యూటీ చాలా ముఖ్యం. లంక వైపు సాగే ప్రయాణం, హనుమంతుడిగా సన్నీ డియో ఎంట్రీ వంటి కీలక సీన్లు పార్ట్ 2 లోనే ఎక్కువగా ఉంటాయి. అందుకే ఒక షెడ్యూల్ పూర్తి కాగానే వెంటనే రెండో భాగం సెట్స్‌ను సిద్ధం చేసి, షూటింగ్ గ్యాప్ లేకుండా చూసుకుంటున్నారు.?అయితే ఇందులో రిస్క్ కూడా లేకపోలేదు. సుమారు రూ. 4000 కోట్ల భారీ పెట్టుబడితో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో పార్ట్ 1 ఫలితంపైనే పార్ట్ 2 భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఒకవేళ మొదటి భాగానికి ఆశించిన స్పందన రాకపోతే రెండో భాగం పరిస్థితి ఏంటనే ప్రశ్న సహజంగానే వస్తుంది. కానీ రామాయణంకు ఉండే బజ్ వేరు, దాన్ని సరైన పద్ధతిలో విజువల్ వండర్‌గా చూపిస్తే ప్రేక్షకులు ఖచ్చితంగా ఆదరిస్తారనేది మేకర్స్ నమ్మకం. పైగా యాష్ లాంటి స్టార్ రావణుడిగా నటిస్తుండటం సినిమాకు పాన్ ఇండియా స్థాయిలో పెద్ద క్రేజ్‌ను తెచ్చిపెడుతోంది.?ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న షెడ్యూల్‌లో రాముడి వనవాసం తర్వాత జరిగే కీలక ఘట్టాలను చిత్రీకరిస్తున్నారు. సీతమ్మ అపహరణ తర్వాత రాముడిలోని అలజడి, ఆపై హనుమంతుడిని కలవడం వంటి భావోద్వేగ సీన్లతో పాటు భారీ యుద్ధ సన్నివేశాలను కూడా ఈ షెడ్యూల్‌లో ప్లాన్ చేశారు. టెక్నాలజీ పరంగా కూడా ఎక్కడా రాజీ పడకుండా, అంతర్జాతీయ సాంకేతిక నిపుణుల సలహాలతో విజువల్ ఎఫెక్ట్స్‌ను రూపొంది స్తున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం విడుదల చేసేలా మేకర్స్ పక్కా ప్రణాళికతో ఉన్నారు. 'రామాయణ' టీమ్ చేస్తున్న ఈ సాహసం భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించేలా కనిపిస్తోంది. మరి 2027లో రాబోయే రెండో భాగం నాటికి మొదటి భాగం ఎటువంటి అంచనాలను క్రియేట్ చేస్తుందో వేచి చూడాలి.



పెద్ది పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేసింది వేదవికా



అద్భుతమైన ఎత్నిక్ లుక్‌తో సంయుక్తా మీనన్ తలదాచుకుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com